

లోన్ యాప్‌ల ఆగడాలు

విశాఖలో మళ్లీ మొదలు

- నాలుగు రోజుల క్రితం యువకుడి ఆత్మహత్య
- ఇన్‌స్టెంట్ లోన్ అంటూ వల
- మొబైల్ ఫోన్‌లకు మెసేజీలు, లింక్‌లు...

- 8లో



నీటి సంఘాల ఎన్నికల్లో కూటమిదే హవా

సాగునీటి వినియోగదారులు సంఘాలు 300

జిల్లాలో ప్రాదేశిక స్థానాలు 2,060

- 1,960 ప్రాదేశిక స్థానాల్లో ఏకగ్రీవం
- 25 చోట్ల ఎన్నికల నిర్వహణ
- ఫలితాలు ప్రకటించాల్సినవి 75 స్థానాలు

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి/ న్యూస్ నెట్‌వర్క్)

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మెజారిటీ స్థానాల్లో కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు మినహా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియను జేసీ జాహ్నవి, నోడల్ అధికారి, జిల్లా జలవనరుల శాఖాధికారి ఎ.త్రినాథం పర్యవేక్షణలో జరిగాయి. శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 300 పోలింగ్ కేంద్రాల్లో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు 1,876 మంది సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

జిల్లాలో మెజారిటీ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాత్రి వరకు అందిన సమాచారం ప్రకారం.. జిల్లాలో భారీ, మధ్యతరహా, చిన్న నీటి వనరులకు సంబంధించి 300 నీటి వినియోగదారుల సంఘాలకు చెందిన 2,060 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎన్నికలు జరిగాయి. వైసీపీ సాగునీటి సంఘాల ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడంతో 1,960 ప్రాదేశిక స్థానాల్లో కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 25 చోట్ల ఎన్నికలు జరగగా, ఆయా స్థానాల్లోనూ కూటమి మద్దతుదారులే ఎన్నికయ్యారు. మరో 75 ప్రాదేశిక సభ్యుల స్థానాల ఎన్నికల ఫలితాలు ప్రకటించాల్సి ఉంది.



స్పీకర్ అయ్యన్నపాత్రుడును కలిసిన నర్సీపట్నం నియోజకవర్గంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు

చిన్ననీటి తరహా నీటి సంఘాలకు....

జిల్లాలో చిన్నతరహా నీటి వనరుల కింద 256 నీటి వినియోగదారుల సంఘాల పరిధిలోని 1,536 ప్రాదేశిక స్థానాల్లో 1,455 మంది ఏకగ్రీవంగా కూటమి మద్దతుదారులు ఎన్నికయ్యారు. 16 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 65 స్థానాల్లో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకోవడంతో ఫలితాలు ప్రకటించలేదు.

మధ్యతరహా నీటి వనరులు...

జిల్లాలో మధ్య తరహా సాగునీటి వనరులకు సంబంధించి ... మిగతా 8వ పేజీలో

సజావుగా ఎన్నికలు

- కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగాయని కలెక్టర్ విజయకృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తాండవ రిజర్వాయర్ పరిధిలో 16 సంఘాలకు, కోనాం, పెద్దేరు, రైవాడ మధ్యతరహా నీటి వనరుల పరిధిలోని 28 సంఘాలకు, చిన్నతరహా సాగునీటి వనరులు 256 సంఘాలకు కలిపి మొత్తం 300 సంఘాలకు ఎన్నికలు సజావుగా జరిగాయని పేర్కొన్నారు. 11 ప్రాదేశిక స్థానాల ఎన్నికలు వాయిదా పడ్డాయని, ఏకగ్రీవం కానివి కొన్ని చోట్ల ఫలితాలు ప్రకటించాల్సి ఉందని, వాటిని కూడా ప్రకటిస్తామని తెలిపారు.



నక్కపల్లి మండలం గొడిచెర్లలో ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘ ప్రతినిధులను అభినందిస్తున్న టీడీపీ, వైసీపీ నేతలు



ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో సాగునీటి సంఘం ఎన్నికల్లో ఓటు వేసేందుకు వచ్చిన రైతులు

లైక్స్ లేవాయె.. కామెంట్స్ రావాయె..

సోషల్ మీడియా వినియోగిస్తున్న యువతకు ఇప్పుడు ఇదే పెద్ద సమస్య!

- సహచరుల ఖాతాలతో పోల్చి చూసుకుంటూ ఆందోళన
- గంటల తరబడి సామాజిక మాధ్యమాల్లోనే గడుపుతున్న వైనం
- పరిధి దాటితే ప్రమాదమంటున్న వైద్యులు
- అసభ్యకర మెసేజీలతో యూట్యూబర్స్, రీల్స్ చేసే వారిలో ఒత్తిడి



(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఒకప్పుడు కుటుంబం, బంధువులు, స్నేహితుల గురించి గొప్పగా చెప్పుకునేవాళ్లు. కాలం మారింది. నేటి తరం కుటుంబం, బంధువుల కంటే సామాజిక మాధ్యమాల్లో వచ్చే లైకులు, కామెంట్లు చూసి గొప్పగా ఫీల్ అవుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో తాము పెట్టే పోస్టుకు లైక్స్, కామెంట్స్ ఎన్ని ఎక్కువ వస్తే...తాము అంత గొప్ప అన్న భావనలో ఉంటున్నారు. పొరపాటున పోస్టులకు ఆశించిన స్థాయిలో రీచ్ రాకపోతే ఒత్తిడికి గురవుతున్నారు. ఇటువంటి సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య రానురాను పెరుగుతోందని మానసిక వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా 25 ఏళ్లలోపు యువతలో ఈ సమస్య అధికంగా ఉంటోందంటున్నారు. ఈ మధ్య ఆదాయం కోసం యూట్యూబ్ చానెల్స్, ఇన్‌స్టాగ్రామ్ పేజీలు స్టార్ట్ చేసిన వారు కూడా వయసుతో సంబంధం లేకుండా ఇటువంటి సమస్యతో బాధపడుతున్నారంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఫ్రెండ్స్ అవుతున్న ముక్కూ, మొహం తెలియనివారు పెట్టే కామెంట్ల కోసం అర్రులు చాస్తూ ఇబ్బందులను కొని తెచ్చుకుంటున్నారు.

పదే పదే చూడడమే పని

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, 'ఎక్స్' (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. కనీసం పదేళ్లు వచ్చే వరకూ కూడా ఆగడం లేదు. వీటిలో ఏదో ఒక ఖాతాను ఓపెన్ చేసి తమకు నచ్చిన ఫొటోలు, విషయాలను పోస్టు చేస్తున్నారు. అయితే, వీటిని వినియోగిస్తున్న ఎక్కువ మందిలో ఒక రకమైన ఉత్సుకత కనిపిస్తోందని చెబుతున్నారు. తాము పోస్ట్ పెట్టిన తరువాత ఎంతమంది దానికి రియాక్ట్ అయ్యారన్న విషయాన్ని తెలుసుకునేందుకు పదేపదే చెక్ చేసుకుంటున్నారు. లైక్‌లు, కామెంట్లు ఎన్ని వచ్చాయన్నది చూసుకుంటున్నారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తే ప్రశాంతంగా ఉంటున్నారు. లేనిపక్షంలో మాత్రం తీవ్రమైన టెన్షన్‌కు గురవుతున్నట్టు చెబుతున్నారు. ఇందులో అధికంగా ఇరవై ఏళ్లలోపువారు ఉంటున్నారు. గంటల తరబడి సోషల్ మీడియా ఖాతాలను వినియోగించే వారిలో ఈ సమస్య అధికంగా ఉంటున్నట్టు చెబుతున్నారు. ఇటువంటివారు పదే పదే ఫోన్ చూసుకుంటూ ... మిగతా 8వ పేజీలో





అభిమానులకు ఫ్లైయింగ్ కిస్ ఇస్తున్న శ్రీలీల

కిస్...క్

సినీ నటి శ్రీలీల శనివారం విశాఖలో సందడి చేసింది. విశాఖలోని డాబాగార్డెన్స్‌లో 'ది చెన్నయ్ షాపింగ్‌మాల్' ప్రారంభోత్సవానికి విచ్చేసి అభిమానులను ఆప్యాయంగా పలకరించింది. శ్రీలీలను చూసేందుకు పరిసర ప్రాంతాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. - విశాఖపట్నం/ఆంధ్రజ్యోతి

ఎస్టీ హాస్టళ్ల కష్టాలు తీరేదెన్నడో ?

నర్సీపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):

ప్రభుత్వ గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల పరిస్థితి దయనీయంగా ఉంది. 100 నుంచి 200 మంది విద్యార్థులు ఉండే ఎస్టీ వసతి గృహాల్లో డబ్ల్యూహెచ్‌వో (వార్డెన్) తప్పితే వంట మనిషి, హెల్పర్, వాచ్‌మన్ పోస్టులు భర్తీకాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. గత్యంతరం లేక భోజన మెనూలో కోత పెట్టి ప్రైవేటుగా సిబ్బందిని పెట్టుకోవలసిన దుస్థితి నెలకొంది.

జిల్లాలో నర్సీపట్నం, చోడవరం, అచ్యుతాపురం, సబ్బవరం, వి.మాడుగుల మండలాలలో 11 ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ వసతిగృహాలు ఉన్నాయి. ఇంటర్ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు సుమారు 1,800 మంది ఉంటారు. వీరంతా కళాశాల వసతి గృహాలలో ఉంటూ దగ్గరలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ నుంచి పీజీ వరకు, ఐటీఐలు, పాలిటెక్నిక్ విద్యను అభ్యసిస్తున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం వసతి గృహంలో కల్పిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక విద్యార్థికి రోజుకి 600 గ్రాములు చొప్పున వసతి గృహాలకు బియ్యం సరఫరా చేస్తూ రూ.1600 డైట్ బిల్లు చెల్లిస్తుంది. కిరాణా, వంట గ్యాస్, కూరగాయలకు వార్డెన్లు నెలంతా ఖర్చు పెట్టి తరువాత బిల్లులు పెట్టుకుంటే విద్యార్థుల సంఖ్యను బట్టి డైట్ బిల్లులు మంజూరు చేస్తుంది.



గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహం

పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సిబ్బంది లేరు

- వంట మనిషి, హెల్పర్, వాచ్‌మన్లను సొంతంగా నియమించుకుంటున్న వార్డెన్లు
- డైట్ బిల్లు నుంచి విద్యార్థికి రూ.8 కోత పెట్టి సిబ్బందికి జీతాలు
- సర్దుబాటు వల్ల ఎస్సీ, బీసీ హాస్టల్స్ కంటే తక్కువ మెనూ
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం (ఫైల్)

మెనూలో వ్యత్యాసం

బీసీ, ఎస్సీ సంక్షేమ కళాశాల విద్యార్థులకు పెడుతున్న మెనూ ప్రకారం ఆదివారం తప్పించి మిగిలిన ఆరు రోజులు ఉదయం పూట పాలు ఇస్తున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యలో స్నాక్స్ వారంలో రెండు రోజులు చికెన్, వారంలో ఆరు సార్లు కోడి గుడ్లు, ప్రతీ రోజు రాత్రి భోజనం తరువాత అరటి పండు పెడుతున్నారు. ఎస్టీ విద్యార్థులకు పెట్టే దినసరి ఆహార పట్టిక ప్రకారం వారానికి మూడు గుడ్లు, కోడి కూర ... మిగతా 8వ పేజీలో

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

- జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య
- 1600 కేసులు పరిష్కారం

- వార్త 8వ పేజీలో..



నేవీ రోడ్డులో ప్రయాణమంటే హడల్

భారీ వాహనాల రాకపోకలతో ఎగసిపడుతున్న దుమ్ము, ధూళి

- ఇబ్బందులు పడుతున్న ద్విచక్ర వాహనచోదకులు
- పరిసర గ్రామాల ప్రజలకూ తప్పని అవస్థలు
- దుమ్ము రాకుండా ఇళ్ల చుట్టూ ప్లాస్టిక్ కవర్లు కట్టుకుంటున్న వైనం

రాంబిల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):

మండలంలోని నేవీ రోడ్డుపై రాయి లోడులతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్ము, ధూళి ఎగసిపడి పరిసర ప్రాంతాలు అధ్వానంగా తయారవుతున్నాయి. ముఖ్యంగా సమీప ఆరు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లోకి పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి వస్తుండడంతో గగ్గోలు పెడుతున్నారు.



నేవీ రోడ్డులో దుమ్ము, ధూళి వెదజల్లుతూ వెళుతున్న లారీ

వాడనర్సాపురం సమీపంలోని ఎన్ఏఓబీ ఏర్పాటు కావడంతో భారీ వాహనాల రాకపోకలు పెరిగాయి. ఎన్ఏఓబీలో నిర్మాణ పనులు జరుగుతుండడంతో అధిక రాయి లోడులతో లారీలు ప్రతి రోజు ఎన్ఏఓబీలోకి వస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా రాయిలోడుతో భారీ వాహనాలు వస్తుండడంతో నేవీరోడ్డులో దుమ్ము, ధూళి ఎగసి వెనుక వస్తున్న ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ... మిగతా 8వ పేజీలో

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- ద్విచక్ర వాహనంపై అనకాపల్లి వెళుతుండగా ఢీకొన్న లారీ

కొత్తూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. అనకాపల్లి మండలం పిసినికాడ జాతీయ రహదారి వద్ద సాయిబాబా గుడి సమీపంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవికుమార్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కశింకోట మండలం వెదురుపర్తి గ్రామానికి చెందిన వేగి విజయలక్ష్మి(46) తన మేనల్లుడు మళ్ల గిరిబాబుతో కలిసి పువ్వులు కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై అనకాపల్లికి బయలుదేరింది. పిసినికాడ వద్ద ఉన్న సాయిబాబా గుడి వద్దకు వచ్చేసరికి అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న లారీ తగిలి విజయలక్ష్మి, ఆమె మేనల్లుడు కిందపడిపోయారు. విజయలక్ష్మి పైనుంచి లారీ దూసుకుపోయింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా స్వగ్రామాన్ని విడిచి కొన్నేళ్లుగా విశాఖపట్నం అక్కయ్యపాలెంలో నివాసముంటున్న ఆమె ఒక శుభకార్యానికి వచ్చిన క్రమంలో ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. ఈమెకు భర్త వేగి శ్రీను, కుమారుడు, కుమార్తె ఉన్నట్టు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతురాలి మేనల్లుడు గిరిబాబు ఇచ్చి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.



వేగి విజయలక్ష్మి (ఫైల్ ఫొటో)

ఓపెన్ బార్‌గా క్రీడా మైదానం

- చీకటి పడితే మందుబాబుల అడ్డా
- తాగిన తర్వాత బాటిళ్లను పగులగొడుతున్నవైనం



రాజీవ్‌గాంధీ క్రీడా మైదానంలో ఖాళీ మద్యం సీసాలు

ఎలమంచిలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): వందల సంవత్సరాల చరిత్ర కలిగిన స్థానిక రాజీవ్‌గాంధీ క్రీడా మైదానాన్ని మందుబాబులకు ఓపెన్ బార్‌గా మారుతోంది. చీకటి పడితే చాలు మందు బాబులు అక్కడ మందు తాగుతూ తూళుతున్నారు. అక్కడే ఖాళీ సీసాలను పగులగొడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. నిత్యం ఉదయం, సాయంత్రం బాల, బాలికలు ఈ క్రీడా మైదానంలో హాకీ, ఫుట్‌బాల్, క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీబాల్ వంటి వాటిపై తర్ఫీదు పొందుతుంటారు. మైదానంలో ఖాళీ మద్యం సీసాలతోపాటు గాజు పెంకుల ముక్కలు దర్శనమిస్తుండడంతో సాధనకు క్రీడాకారులు ఇక్కట్లు పడుతున్నారు. ప్రతి రోజూ సాయంత్రం నుంచి క్రీడా మైదానంపై పోలీసులు నిఘా పెట్టాలని పలువురు సూచిస్తున్నారు. లేకుంటే మైదానం వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అచ్యుతాపురం జంక్షన్‌లో బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలి

అచ్యుతాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం జంక్షన్‌లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం అన్నారు. శనివారం ఆమె ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ అనకాపల్లి, రాంబిల్లి, ఎలమంచిలి, పరవాడ, గాజువాక, పూడిమడక గ్రామాలకు వెళ్లాలంటే అచ్యుతాపురం జంక్షన్ దాటే వెళ్లాలన్నారు. దీనికితోడు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు కూడా ఈ కూడలిలో వాహనాల కోసం పడిగాపులు కాస్తుంటారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వమైనా పట్టించుకొని, ఇక్కడ బస్‌షెల్టర్‌ని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కార్యవర్గం



ఎలమంచిలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం.బాలాజీ, కార్యదర్శిగా ఎం. రమణ, ఉపాధ్యక్షుడిగా గౌతం కుమార్, సహాయ కార్యదర్శులుగా ఏ.అభి, పి. కృపానంద్, జిల్లా కమిటీ సభ్యులుగా జనార్దన్, విజయ్. నూకరాజు, వెంకట్,నాగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రతినిధులు తెలిపారు.

రెండు టీసీలకు జరగని ఎన్నికలు

మునగపాక, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో 11 సాగునీటి సంఘాల్లో 66 టీసీ స్థానాలకుగాను రెండు స్థానాలకు ఎన్నిక జరగలేదని, మిగిలిన అన్ని స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని ఇరిగేషన్ ఏఈఈ వినయ్‌కుమార్ శనివారం తెలిపారు. వెంకటాపురం, తిమ్మరాజుపేట కృష్ణరాజు ఛానల్ టీసీలకు సమయానికి నామినేషన్లు వేయకపోవడంతో ఎన్నిక జరగలేదన్నారు. అనకాపల్లి ఆవకాలువ సంఘానికి సంబంధించి మునగపాక టీసీ-1, టీసీ-2లకు జరిగిన ఎన్నికలో తండ్రి, కొడుకులు ఎన్నికయ్యారు. వారిలో కొడుకు దొడ్డి లీలా మహేష్ వైస్ చైర్మన్ అయ్యారు.

ఇంటర్ విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంకుల పంపిణీ

నక్కపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల ప్రథమ స్థానంలో నిలవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్ బోర్డు కొత్తగా ప్రవేశపెట్టి సంకల్పం కార్యక్రమంలో భాగంగా చదువులో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులకు క్వశ్చన్ బ్యాంకులను ప్రిన్సిపాల్ అందజేశారు. పిల్లలకు పలు సూచనలు చేశారు. వీటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భీమసేన, అప్పారావు, కొప్పిశెట్టి హేమలత, శైలజ పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి ఎన్నికలు

అచ్యుతాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాలుగు సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మెలిపాక గెడ్డ నీటి సంఘం అధ్యక్షుడిగా ఎంజేపురానికి చెందిన వీసం సత్యారావు, కొండకర్ల ఆవ సంఘానికి హరిపాలెంకి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు కాండ్రేగుల జోగినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే పురిటిగెడ్డ సంఘానికి పెదపాడుకి చెందిన జనప రెడ్డి సత్యనారాయణ, గొరికివాని గెడ్డ సంఘానికి ఎర్రవరానికి చెందిన టీడీపీ నాయకుడు గూడేల కనకారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏడు నీటి సంఘాలు ఏకగ్రీవం

అన్నింటా కూటమి మద్దతుదారులే విజయం



భూమి కాలువ చైర్మన్, వైస్ చైర్మన్‌లను అభినందిస్తున్న జనసేన నేతలు గెడ్డం బుజ్జి, తోట నగేశ్

పాయకరావుపేట రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం నిర్వహించిన ఏడు సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమైనట్టు సాగునీటి శాఖ ఏఈఈ జి.శ్రీరామ్మూర్తి తెలిపారు. మండలంలోని భూమి కాలువ, ఆవ కాలువ, ముఠా కాలువ, మంగవరం కాలువ, మాసాహెబ్‌పేట కాలువ, రాజవరం కాలువ, పాల్తేరు కనుముల చెరువు, నీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికలలో కూటమి మద్దతుదారులు చైర్మన్, వైస్ చైర్మన్లగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలలో మంగవరం కాలువ, శ్రీరాంపురం ముఠా కాలువ 4వ సెగ్మెంటుకు సంబంధించి వివాదాలు చోటు చేసుకున్నాయి. మంగవరం కాలువ సాగునీటి సంఘం ఎన్నికలలో ఒక వర్గం వారు నామినేషన్ వేయడానికి సమయం ముగిసిందని ఎన్నికల అధికారులు నామినేషన్‌ను తిరస్కరించడంతో గొడవ జరిగింది. సీఐ జీఎస్. అప్పన్న గొడవ సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోగా 6 సెగ్మెంట్లలో ఒక్కొక్క నామినేషనే దాఖలు చేయడంతో ఏకగ్రీవం అయినట్టు అధికారులు ప్రకటించారు. ముఠా కాలువ 4వ సెగ్మెంటు ఎన్నికలలో గొడవ జరగడంతో ఎన్నికను వాయిదా వేసినట్టు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఆవకాలువ 5వ సెగ్మెంటుకు పోటీ నిర్వహించగా కూటమి అభ్యర్థి విజయం సాధించారు. ఎన్నికలకు ముందు నుంచే కూటమి నేతలు పెదిరెడ్డి చిట్టిబాబు, గెడ్డం బుజ్జి, తోట నగేశ్ గ్రామాలలోని కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, సాగునీటి సంఘాల ఎన్నికలలో అందరూ ఒకే తాటిపై ఉండి కూటమి అభ్యర్థులే ఎన్నికయ్యేలా కృషి చేశారు. భూమి కాలువ చైర్మన్‌గా గెడ్డం చలపతిరావు (చైతన్య), వైస్ చైర్మన్‌గా పైలా నూకయ్యనాయుడు, ముఠా కాలువ చైర్మన్‌గా చింతలపు రామారావు, వైస్‌చైర్మన్‌గా కాశపు రామకృష్ణ, ఆవ కాలువ చైర్మన్‌గా గణపర్తి చంద్ర నరసింహారావు, వైస్ చైర్మన్‌గా ప్రగడ అప్పారావు, మంగవరం కాలువ చైర్మన్‌గా గూటూరు రామగోవిందు, వైస్ చైర్మన్‌గా సుంకర అప్పారావు, మాసాహెబ్‌పేట కాలువ చైర్మన్‌గా నారపురెడ్డి జోగిరాజు, వైస్ చైర్మన్‌గా కీర్తి సీతారాం, రాజవరం కాలువ చైర్మన్‌గా పిరుమళ్ల గోవిందరావు, వైస్ చైర్మన్‌గా కుండల నాగరాజు, కనుముల చెరువు చైర్మన్‌గా గణసాల గంగేశ్వరరావు, వైస్‌చైర్మన్‌గా బుద్దాల వీరబాబు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాగునీటి సంఘాలలో ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను కూటమి నేతలు పెదిరెడ్డి చిట్టిబాబు, గెడ్డం బుజ్జి, తోట నగేశ్, గెడ్డం కన్నబాబు, గొర్లె రాజుబాబు, గూటూరు శ్రీనివాసరావు, చిక్కాల శ్రీనివాసరావు, చింతలపు ప్రదీప్, కంకిపాటి వెంకటేశ్వరరావు, కలిదిండి సతీష్‌రాజు, గోపీరాజు, కురందాసు శివ, పల్లి దుర్గ అభినందించి సన్మానించారు.

సుంకపూర్ ఐదో సెగ్మెంట్ ఎన్నిక వాయిదా

- బైఠాయించిన నాయకులు
- జల్లూరు ఎన్నికల కేంద్రం వద్ద ఉద్రిక్తత



జల్లూరు కేంద్రం వద్ద బైఠాయించిన జనసేన నాయకుడు శ్రీనివాసరావును బలవంతంగా పైకిలేపుతున్న సీఐ, ఎస్ఐ

కోటవురట్ల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):మండలంలో మూడు మేజర్ ఛానళ్లకు, ఏడు మైనర్ ఛానళ్లకు అధికారులు శనివారం ఎన్నికలు నిర్వహించగా.. దుగ్గాడ సుంకపూర్ ఐదో సెగ్మెంట్, కోటవురట్ల ఛానల్ నాలుగో సెగ్మెంట్ల ఎన్నిక వాయిదా పడ్డాయి. దుగ్గాడ మైనర్ ఇరిగేషన్ ఛానల్‌లో ఐదో సెగ్మెంట్ డైరెక్టర్ విషయంలో టీడీపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయారు. ఒక వర్గం ఎన్నికను వాయిదా వేయించడానికి ఆది నుంచి గట్టిగా ప్రయత్నించారు. నామినేషన్ వేసేందుకు ఒక వర్గం వెళుతుండగా మరో వర్గం నాయకుడు నామినేషన్ పత్రాన్ని చించివేశాడు. దీంతో నామినేషన్ పత్రాన్ని చించివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను మరో వర్గం నేతలు డిమాండ్ చేశారు. చివరి నిమిషంలో దుర్గాడ ఛానల్ సుంకపూర్ ఐదో సెగ్మంట్ ఎన్నికలను వాయిదావేస్తున్నట్టు ఎన్నికల అధికారి రాణి ప్రకటించడంతో జనసేన మండల అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ (రెబల్) నాయకులు బైఠాయించారు.ఎన్నికల కేంద్రం నుంచి బయటకు రాకుండా నేతలంతా గంటసేపు అడ్డుకున్నారు. ఈ దశలో ఎస్.రాయవరం సీఐ రామకృష్ణ, కోటవురట్ల ఎస్ఐ రమేష్ ఎన్నికల అధికారి రాణికి రక్షణ కల్పించారు. అదే సమయంలో పోలీసులతో నాయకులు వాగ్వాదానికి దిగారు. చివరకు నాయకులకు నచ్చజెప్పి ఎన్నికల అధికారిణి రాణిని బయటకు తీసుకువచ్చారు. అలాగే కోటవురట్ల మైనర్ చానల్ నాలుగో నంబరు టీసీకి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో ఎన్నికను వాయిదా వేశారు.

మూడు మేజర్, ఏడు మైనర్ ఛానళ్లు ఏకగ్రీవం

మండలంలోని మూడు మేజర్ చానళ్లకు, ఏడు మైనర్ చానళ్లకు అధికారులు శనివారం ఎన్నికలు నిర్వహించారు. వీటిలో దుగ్గాడ సుంకపూర్ ఐదో సెగ్మెంట్, కోటవురట్ల చానల్ నాలుగో సెగ్మంట్ల ఎన్నిక వాయిదా పడ్డాయి. తాండవ మేజర్ ఛానల్‌లో పాములవాక చైర్మన్‌గా లోకవరపు కూలయ్యనాయుడు, వైస్ చైర్మన్‌గా సుర్ల రామచంద్ర, బీకేపల్లి ఛానల్ చైర్మన్‌గా శీరంరెడ్డి సన్యాసినాయుడు, వైస్ చైర్మన్‌గా పెట్ల రామునాయుడు, కోటవురట్ల ఛానల్ చైర్మన్‌గా పల్లెల దేవి, వైస్ చైర్మన్‌గా సత్యనారాయణమూర్తిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీకేపల్లిమైనర్ ఛానల్ ఊటగెడ్డ చైర్మన్‌గా సుర్ల సన్యాసినాయుడు, వైస్ చైర్మన్‌గా సుర్ల మాణిక్యం, కోదండరామ చెరువు చైర్మన్‌గా ఎం. రామాజోగీశ్వరరావు, వైస్ చైర్మన్‌గా కరణం సూరిబాబు, లింగాపురం పెదచెరువు చైర్మన్‌గా పోలిపర్తి గోవింద, వైస్ చైర్మన్‌గా సింగంపల్లి రాంబాబు, కోటవురట్ల చానల్ చైర్మన్‌గా ఎస్. వరహాలబాబు, వైస్‌చైర్మన్‌గా కేవీఎస్ అప్పారావు, గొట్టివాడ గోవాడ గెడ్డ ఛానల్‌కు చైర్మన్‌గా వేణు వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా బీమిని మాణిక్యలరావు ఎన్నికయ్యారు. అలాగే చౌడువాడ ఛానల్‌కు చైర్మన్‌గా కోలాగని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌గా ఎ.సత్యనారాయణ, జల్లూరు దుగ్గాడ ఛానల్ చైర్మన్‌గా లాలం అప్పలనాయుడు, వైస్ చైర్మన్‌గా పెట్ల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాంబిల్లిలో 13 నీటి సంఘాలు ఏకగ్రీవం

రాంబిల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శనివారం 13 నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో కూటమి బలపరిచిన వారు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో 9 మంది టీడీపీకి చెందినవారు కాగా నలుగురు జనసేన పార్టీకి చెందినవారు ఉన్నారు. ఒండూరు ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా శానాపతి సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ముమ్మిన కాసులునాయుడు, కట్టుబోలు ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా కరణం ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా బద్ది కామేశ్వరరావు, తాటాకులపాలెం ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా బొద్దపు వేమయ్యదొర, వైస్ ప్రెసిడెంట్‌గా బద్ది వెంకట సత్యమురళి, కృష్ణమ్మ ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా కలిదిండి వెంకట మల్లప్పరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా బద్ది ఈశ్వరరావు, కొత్తలి ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా మారిశెట్టి రాము, వైస్ ప్రెసిడెంట్‌గా నానేపల్లి శ్రీనివాసరావు, ఏడుముళ్ల ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా బొద్దపు సూర్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా సూరిశెట్టి అప్పారావు, దిమిలి ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా శిగిరెడ్డి సన్యాసి దేముళ్లు, వైస్ ప్రెడిడెంట్‌గా కరణం సత్యప్రసాద్, పంచదార్ల వెల్చూరు ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా ఉమ్మిడి సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ముత్తా రమణ, కొత్తూరు నాళి ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా కన్నం రామసోదరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా కన్నం రాంబాబు, కుమ్మరాపల్లి ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా చొచ్చుపట్ల రమణ, వైస్ ప్రెసిడెంట్‌గా ఎలమంచిలి బాబులు, బాబాకాన్ ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా ఆకుల మంగరాజు, వైస్ ప్రెసిడెంట్‌గా అల్లవరపు వెంకట నరసింహారావు, తామరచర్ల ఛానల్‌కు ప్రెసిడెంట్‌గా సుందరపు అప్పలనాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా మామిడి శేషు, తేగటిదిబ్బ ఛానల్‌కు ప్రెడిడెంట్‌గా సమ్మెట్ల లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా మడగల రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచదార్లలో ఎన్నికల నిర్వహణను నీటి సంఘాల జిల్లా ఎన్నికల అధికారి రాజేంద్రకుమార్ పర్యవేక్షించారు. నీటి సంఘాల జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, రాంబిల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, రాంబిల్లి సీఐ నర్సింగరావు, ఇరిగేషన్ అధికారి శివాజీ ఆయా గ్రామాల్లో జరిగిన నీటి సంఘాల ఎన్నికల తీరును పర్యవేక్షించారు. సాగునీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం కావడం పట్ల కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులను టీడీపీ, జనసేన మండల శాఖ అధ్యక్షులు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర అభినందనలు తెలియజేశారు.



మునగపాక: అనకాపల్లి ఆవకాలువ, కృష్ణంరాజు ఛానల్ కమిటీతో కూటమి శ్రేణులు

మునగపాకలో 11 సంఘాలు..

మునగపాక, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో 11 సాగు నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. చల్లమల్ల సంఘం చైర్మన్‌గా కొరపాటి వీరరాజశేఖర్, వైస్ చైర్మన్‌గా యాదగిరి రాము, గర్లాడ ఛానెల్ చైర్మన్‌గా పెంటకోట సత్యగణేష్, వైస్ చైర్మన్‌గా పి.బాలకృష్ణ, కొమరాజు ఛానెల్ చైర్మన్‌గా కోరిబిల్లి శివగణేష్, వైస్ చైర్మన్‌గా కాండ్రేగుల రాము, రాజు ట్యాంక్ చైర్మన్‌గా ఉల్లింగల చిన అప్పారావు, వైస్ చైర్మన్‌గా సిద్ధాబత్తుల చిన నాగేశ్వరరావు, కృష్ణంరాజు ఛానెల్ చైర్మన్‌గా పెంటకోట రాము, వైస్.చైర్మన్‌గా పెంటకోట శ్రీరామ్మూర్తి, నాగులాపల్లి ఛానెల్ చైర్మన్‌గా దొడ్డి వీరవెంకటరావు, ఉల్లింగల పూర్ణచంద్రరావు, అనకాపల్లి ఆవకాలువ చైర్మన్‌గా ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు, వైస్.చైర్మన్‌గా దొడ్డి లీలా మహేష్, రోలుగెడ్డ సిస్టమ్ చైర్మన్‌గా చదరం నూకఅప్పారావు, వైస్.చైర్మన్‌గా దాసుపాత్రుని వినోద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఊర చెరువు చైర్మన్‌గా అప్పికొండ వెంకట అప్పల సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా బలిరెడ్డి శ్రీనివాసరావు, చచ్చర్ల గెడ్డ చైర్మన్‌గా పెంటకోట రాము, వైస్ చైర్మన్‌గా మారిశెట్టి చినమల్లెపూలు, చిన ఆవ సంఘం చైర్మన్‌గా సూరిశెట్టి పరమేశ్వరరావు, వైస్.చైర్మన్ రావి తమ్మునాయుడులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశరాం, కూటమి నాయకులు, ఎన్నికలను పర్యవేక్షణ చేశారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా స్థానిక ఎస్.ఐ పి.ప్రసాదరావు చర్యలు చేపట్టారు.

11 నీటి సంఘాలు దక్కించుకున్న కూటమి నేతలు



ఎలమంచిలి: జంపపాలెం ఛానల్ విజేతలను అభినందిస్తున్న టీడీపీ, జనసేన నేతలు

ఎలమంచిలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం జరిగిన 11 సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని సంఘాలను కూటమి నేతలు దక్కించుకున్నారు. ఏటికొప్పాక ఛానల్ అధ్యక్షుడిగా సీహెచ్‌వీఎస్. దేవీ ప్రసాద్(టీడీపీ), వైస్ చైర్మన్‌గా రావి చలపతి(జనసేన), కొత్తలి రిజర్వాయర్ అధ్యక్షుడిగా మర్రి రాంబాబు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా జి.అప్పలరాజు(జనసేన), పురుషోత్తపురం తాళ్లమ్మ చెరువు అధ్యక్షుడిగా రాజాన సత్యనారాయణ(జనసేన). వైస్ ప్రెసిడెంట్ పి.వెంకటరమణ, పులపర్తి ఛానల్ అధ్యక్షుడిగా సుంకర బుల్లిబాబు(జనసేన). వైస్ ప్రెసిడెంట్ యడ్ల కాంతారావు, పెదపల్లి శేషుగెడ్డ ఛానల్ అధ్యక్షుడిగా మరిసా నాగ సత్తిబాబు(జనసేన), వైస్ ప్రెసిడెంట్‌గా బొద్దపు రమణ(టీడీపీ), కొక్కిరాపల్లి యడ్లగెడ్డ రిజర్వాయర్ అధ్యక్షుడిగా గొర్లె తాతబాబు(టీడీపీ), పంచదార్ల అప్పారావు, తెరువుపల్లి కండి ఛానల్ అధ్యక్షుడిగా టి.కోటిపల్లి నాయుడు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్ దాసరి గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కట్టుపాలెం గోపరాజు ఛానల్ అధ్యక్షుడిగా పందూరి సత్యనారాయణ(జనసేన). వైస్ ప్రెసిడెంట్‌గా పందూరి కాంతం(వైసీపీ), సోమలింగపాలెం గొల్లకుంట ఛానల్ అధ్యక్షుడిగా పిల్లా గోవింద(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్ పిల్లా సత్యనారాయణ(టీడీపీ), జంపపాలెం ఛానల్ అధ్యక్షుడిగా దాడి చంద్రశేఖర్(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా కొఠారు అచ్చియ్యనాయుడు(జనసేన), నరసాపురం డామ్ జంపపాలెం సంఘం అధ్యక్షుడిగా ఉప్పలూరి అప్పలనాయుడు(టీడీపీ) వైస్ ప్రెసిడెంట్‌గా ఎల్లపు సూరిబాబు(టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారులు తెలిపారు. నూతన అధ్యక్ష, ఉపాధ్యక్ష, డైరెక్టర్లకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. గెలుపొందిన కూటమి మద్దతుదారులను టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కాండ్రకోట చిరంజీవి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గొర్లె నానాజీ, ఆడారి రమణబాబు, సీనియర్ నేతలు కొఠారు సాంబ, ఆడారి ఆదిమూర్తి, గొర్లె బాబూరావు, పిల్లా ఆదిబాబు, బొద్దపు నాగేశ్వరరావు, జనసేన పార్టీ నేతలు అభినందించారు.

నక్కపల్లిలో...

మండలంలోని జి. జగన్నాథపురం, చినదొడ్డిగల్లు, కాగిత, ఉద్దండపురం, గొడిచెర్ల గ్రామాల్లో సాగునీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికల అధికారిగా ఏవో ఉమాప్రసాద్ వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్దండపురం నీటి సంఘం చైర్మన్‌గా ఇరుబండి సూరిబాబు, వైస్ చైర్మన్‌గా పొడగట్ల సత్య గోవింద్ ఎన్నికయ్యారు. మొదటి రెండున్నరేళ్లు సూరిబాబు తరువాత రెండున్నరేళ్లు పొడగట్ల సత్య గోవింద్ చైర్మన్‌గా వ్యవహరించేలా నిర్ణయించుకున్నారు. చినదొడ్డిగల్లు పాలెపు చెరువు చైర్మన్‌గా వెలగా నారాయణరావు(వైసీపీ), వైస్ చైర్మన్‌గా మాకిరెడ్డి అప్పన్న(కూటమి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే గ్రామంలోని కనుమల చెరువు చైర్మన్‌గా కొప్పిశెట్టి పకీరు(కూటమి), వైస్ చైర్మన్‌గా పాలూరి కమల(వైసీపీ), పరగణం చెరువు చైర్మన్‌గా తూము చెల్లయ్య(కూటమి), వైస్ చైర్మన్‌గా తూము రాము(కూటమి) ఎన్నికయ్యారు. జి. జగన్నాథపురం తిరుపతిరాజు చెరువు చైర్మన్‌గా బి. జగ్గారావు, వైస్ చైర్మన్‌గా ఎస్.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వారిని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్ అభినందించారు.

గొడిచెర్ల బాపిరాజు చెరువు అధ్యక్షుడిగా వెలగా ఉప్పయ్య, వైస్ చైర్మన్‌గా అల్లు సత్యనారాయణ, కొత్త చెరువు అధ్యక్షుడిగా నల్లల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా జి. వెంకట రమణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ నాయకుడు వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేశ్, బుజ్జి, వైబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నిక ప్రశాంతం



ఎస్.రాయవరంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను సన్మానించిన టీడీపీ నేతలు అబద్ధం, వెంకటరాజు

ఎస్.రాయవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 19 సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికల్లో 18 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవం కాగా వమ్మవరం పరిధిలోని కొత్తపాలెం, మాన్యాల, కామరాజు కాలువ సంఘానికి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో వాయిదా పడినట్టు ఇరిగేషన్ ఏఈ భాను తెలిపారు. ఎన్నికలు జరిగిన వాకపాడు ఛానల్‌కు చెర్మన్‌గా గంపా ప్రకాశరావు (జనసేన), వైస్ చైర్మన్ ముప్పిన శ్రీనివాస్ (టీడీపీ), సర్వసిద్ధి రావుల చెరువు చైర్మన్‌గా చలమల నరసింగరావు (టీడీపీ), వైస్ చైర్మన్ ఎ బండయ్య (టీడీపీ), సర్వసిద్ధి లచ్చిరాజు కాలువ చైర్మన్ తుమ్మపాల ఆదినారాయణ (టీడీపీ), వైస్ చైర్మన్ చల్లపల్లి రాము (టీడీపీ), పెదఉప్పలం పెద్ద కాలువకు చైర్మన్ మాటరాజు యేసు ప్రభురాజు (టీడీపీ), వైస్ చైర్మన్ వీర్ల లక్ష్మి (టీడీపీ), పెదగుమ్ములూరు కాలువ చైర్మన్ దాట్ల కృష్ణమూర్తిరాజు (టీడీపీ), వైస్ చైర్మన్ తేటకాయల రాంబాబు (టీడీపీ), జేవీపాలెం వెంకయ్య కృష్ణసాగర్ కాలువ చైర్మన్ నడిగట్ల సంజీవు (టీడీపీ), వైస్ చైర్మన్ రౌతు లక్ష్మన్ (టీడీపీ), రాయవరం పెద్దకాలువ చైర్మన్ దుబాసి రాంబాబు, వైస్ చైర్మన్ భీమరశెట్టి పెదరాము, పేపకాయల కాలువ చైర్మన్ తాటికాయల వరలక్ష్మి (టీడీపీ), వైస్ చైర్మన్ పంటగొలుసుల సత్య వెంకటేష్ (టీడీపీ), వమ్మవరం, పెనుగొల్లు కాలువ చైర్మన్ పల్లెల వరహాలబాబు (టీడీపీ), వైస్ చైర్మన్ కొవ్వూరు పెద సత్యనారాయణరాజు, కర్రి బొమ్మన్న కాలువ చైర్మన్ పోతు గోవిందరావు (బీజేపీ), వైస్ చైర్మన్ పినపాత్రుని దివానం (టీడీపీ) ఎన్నికయ్యారు. అలాగే పెనుగొల్లు మూలపాలెం ఛానల్ చైర్మన్ సమ్మంగి నాగరాజు (టీడీపీ), వైస్ చైర్మన్ పైల రామకృష్ణ (టీడీపీ), లింగరాజుపాలెం ఛానల్ చైర్మన్ దండు కృష్ణవేణి (టీడీపీ), వైస్ చైర్మన్ మాసవరపు లక్ష్మి (టీడీపీ), గండి కాలువ చైర్మన్ కె. నారాయణరావు (టీడీపీ), వైస్ చైర్మన్ కంచి శివ (టీడీపీ), ఆవదాను కాలువ చైర్మన్ నాళం విశ్వనాథం (టీడీపీ), వైస్ చైర్మన్ బి. రమణమ్మ (టీడీపీ), కొరుప్రోలు ఛానల్ చైర్మన్ ఉప్పలపాటి మహేశ్వరరావు (టీడీపీ), వైస్ చైర్మన్ కె. సత్తిబాబు(టీడీపీ), చినఉప్పలం కాలువ చైర్మన్ మామిడి సత్యవేణి (టీడీపీ), వైస్ చైర్మన్ పినపాత్రుని గోవిందు (టీడీపీ), పులపర్తి ఆనకట్ట దార్లపూడి చైర్మన్ పినపాత్రుని నూకరాజు (టీడీపీ), వైస్ చైర్మన్ నల్లమారి కుమారి (టీడీపీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరినీ టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు ఎస్. వెంకటరాజు తదితర టీడీపీ, జనసేన నాయకులు సన్మానించారు.

రేపటి నుంచి ధనుర్మాసోత్సవాలు

పాయకరావుపేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాధారుక్మిణీ సహిత పాండురంగస్వామి దేవస్థానంలో సోమవారం నుంచి నెల రోజులపాటు ధనుర్మా సోత్సవాలను నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె.దివ్యతేజ తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు యి.కృష్ణస్వామి ఆధ్వర్యం లో సోమవారం ఉదయం 6.44 గంటలకు ధన్నుసంక్రమణంతో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు జనవరి 15వ తేదీ వరకు జరుగుతాయన్నారు. జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాస పూజలు నిర్వహించనున్నామన్నారు. ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 9వ తేదీ వరకు పది రోజులపాటు స్వామివారు దశావతారాల్లో భక్తులకు దర్శనమిస్తారన్నారు. జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం, స్వామివారి వైకుంఠ మండప సేవ, లక్ష తులసిపూజ, లక్ష కుంకుమార్చన, విశేష గరుడవాహన సేవ తదితర క్రతు వులు నిర్వహిస్తారన్నారు. జనవరి 10 నుంచి 14వ తేదీ వరకు అధ్యయనో త్సవాలు, ఆండాళ్ళమ్మవారి నీరాటోత్సవాలతోపాటు 14వ తేదీ సాయంత్రం గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత కన్నుల పండువగా నిర్వహిస్తారన్నారు. జనవరి 15వ తేదీన నిర్వహించే తోట ఉత్సవంతో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయని వారు తెలిపారు. ఈనెల 27వ తేదీన ధనుర్మాస సమారాధన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించాలని ఆలయ ఈవో దివ్యతేజ కోరారు.

న్యాయంపూడి సర్పంచ్‌కు సన్మానం



వరహాలబాబును సత్కరిస్తున్న డెయిరీ డైరెక్టర్ రామకృష్ణ, పెద్దలు

నక్కపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి స్వీకరించిన న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలబాబును శనివారం గ్రామంలో పలువురు సత్కరించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ తదితరులు గ్రామస్థుల సమక్షంలో సర్పంచ్‌ను సన్మానించారు. అనంతరం ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారికి అవార్డును చూపించగా ఆమె సర్పంచ్ వరహాలబాబును అభినందించారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు.

ముగిసిన హస్తకళ ప్రదర్శన



ప్రదర్శనలో పాల్గొన్న దృశ్యం

అచ్యుతాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రశాంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగిన హస్తకళల ప్రదర్శన శనివారంతో ముగిసింది. చివరి రోజు శనివారం లక్కబొమ్మలు, వెదురు, మట్టి, ఎంబ్రాయిడరీ, క్రాఫ్ట్ వంటివి ప్రదర్శించారు. వీటిని పలువురు ఆసక్తిగా తిలకించారు. విజయవాడ హ్యాండ్ క్రాఫ్ట్ సర్వీస్ సెంటర్‌కి చెందిన హస్తకళా నిపుణులు హాజరై హస్తకళలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా ముసిలితల్లి అమ్మవారి వార్షికోత్సవం




అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రగడ నాగేశ్వరరావు

అచ్యుతాపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుప్పితూరు శివారు ముసలమ్మపాలెంలో ముసిలితల్లి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఏపీ రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు చిన్ని పంతులు పూజా కార్యక్రమాలు చేయించారు. కార్యక్రమంలో కూండ్రపు వెంకునాయుడు, శేషు, దేవుడు, నాయుడు బాబు, కొండబాబు, అర్జున తదితరులు పాల్గొన్నారు.

వరాహానదిలో ట్రాక్టర్ బోల్తా

ఎస్.రాయవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సోముదేవుపల్లి వద్ద వరాహానదిలో శనివారం ట్రాక్టర్ బోల్తా పడింది. పాత సోముదేవుపల్లి నుంచి కొత్త సోముదేవుపల్లి ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలోకి వచ్చేసరికి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ అప్రమత్తమై దూకేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. వరాహానది గట్టు చాలా వరకు కోతకు గురవడంతో వాహనాల రాకపోకలకు అవకాశం లేక గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు.

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న పీలా



గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న పీలా గోవింద

మునగపాక, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాగులాపల్లి గౌరీపరమేశ్వరులను శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మాజీఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గౌరీపరమేశ్వరులను దర్శించుకు న్నారు. ఆలయంలో ఆయన పేరిట ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, మాజీసర్పంచ్ యల్లపు వెంకటభాస్కరరావు ఉన్నారు.

ఘనంగా తాడి పెద్ది అచ్చు మహోత్సవం

ఎస్.రాయవరం, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో శనివారం ఉదయం సర్పంచ్ అల్లు ప్రశాంతి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి దంపతుల ఆధ్వర్యంలో తాడి పెద్ది అచ్చు (సింహాద్రి అప్పన్న కల్యాణం) మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తాడి పెద్దిను గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు యేజెర్ల నవీన్‌రాజు, గుర్రం రామకృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కొణతాల రామకృష్ణ

కుంచావారి గౌరమ్మ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి మెయిన్ రోడ్డులోని కుంచావారి గౌరీపరమేశ్వరుల ఉత్సవ పోస్టర్‌ను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆవిష్కరించారు. జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఎం.వీరభద్రరావు, సభ్యులు కొమ్మోజు రామకృష్ణ, అద్దెపల్లి పోతురాజు, కుంచా ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



కలశ పూజ చేస్తున్న అర్చకులు, భక్తులు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ శతజయంతి వేడుకల్లో భాగంగా మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారు జామున అమ్మవారి నామస్మరణతో పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, నీరాజన మంత్ర పుష్పాలు నిర్వహించారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి అష్టోత్తర 249 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టాదశ శక్తి పీఠాలు 18 మంది దేవతామూర్తులు పూజలు చేశారు. యాగశాలలో సుదర్శన హోమం నిర్వహించారు. కూర్మన్నపాలెం విద్యార్థులతో లవకుశ భరతనాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శతజయంతి ఉత్సవాల ఛైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో-ఛైర్మన్ డాక్టర్ గ్రంథి శేషకుమార్, ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

▸▸ దక్షిణ మధ్య రైల్వే ఏడీఆర్ఎం ఎడ్విన్



అధికారులతో మాట్లాడుతున్న ఏడీఆర్ఎం ఎడ్విన్

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ విభాగం ఏడీఆర్ఎం పీఈ.ఎడ్విన్ అధికారులకు సూచించారు. అనకాపల్లి రైల్వేస్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే మార్చి నెలాఖరునాటికి పనులు పూర్తయ్యేలా వేగవంతం చేయాలన్నారు. రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు వచ్చి వెళ్లే రెండు మార్గాలను పరిశీలించి ముఖద్వారాలు ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట స్టేషన్ మేనేజర్ సచ్చినివాస్, పలువురు రైల్వే అధికారులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనతో సాగాలి

ఏఎంఏఎల్ కళాశాల సిల్వర్ జూబ్లీ కరస్పాండెంట్ సన్యాసిరావు



సన్యాసిరావును సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

కొత్తూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు నడుచుకోవాలని ఏఎంఏఎల్ కళాశాల సిల్వర్ జూబ్లీ కరస్పాండెంట్ వీవీ.సత్యనారాయణ పిలుపునిచ్చారు. కళాశాలలో శనివారం లక్ష్య సాధనపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాన్ని సాధించే దిశగా నడుచుకోవాలన్నారు. ఒకవేళ లక్ష్యాన్ని సాధించకపోతే నిరాశ చెందకుండా అందుకు గల కారణాలను తెలుసుకొని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితం చాలా విలువైనదని క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు. అనంతరం సన్యాసిరావును కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టీ.నిరంజన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో బీఎంవీపీ నాయుడు, కళాశాల సూపరింటెండెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

శారదానగర్ రోడ్డులో ఆక్రమణలపై ఫిర్యాదు



శారదానగర్ రహదారి పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణాలు

కొత్తూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మేజర్ పంచాయతీ కొత్తూరు శారదానగర్ ప్రధాన రహదారి ఆక్రమణకు గురైందని స్థానికులు శనివారం పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగించే మార్గంలో స్థానికులు ఆక్రమణలు చేపడుతున్నారు. ఎల్ఎఫ్ ఆడిట్, జిల్లా పరిషత్ రహదారులు, భవనాల శాఖ, నీటి పారుదల శాఖలకు చెందిన పలు స్థలాలు ఇప్పటికే ఆక్రమించుకొని భారీ నిర్మాణాలు చేపట్టారు. తాజాగా మరో ఆక్రమణ జరుగుతోందని స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. పలు నివాసాలకు రహదారిగా ఉన్న ప్రాంతాన్ని ఆక్రమించి అక్కడ ముందుగా తాత్కాలిక నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఆక్రమణలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం



అనకాపల్లి పట్టణంలో చెర్లోపలి కాలువ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నియామకపు పత్రాలు ఇస్తున్న ఎన్నికల అధికారి

అత్యధిక స్థానాల్లో ఏకగ్రీవం.. కూటమి మద్దతుదారుల హవా

అనకాపల్లి, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కువ స్థానాల్లో ఏకగ్రీవాలు అయ్యాయి. కూటమి పార్టీల మద్దతుదారులు హవా సాగించారు.

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి పట్టణంలోని మూడు సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. యల్లయ్య కాలువ, పులికాలువ, చెర్లోపలి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో కూటమి సానుభూతిపరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చెర్లోపలి సంఘానికి అధ్యక్షుడిగా బుద్ద తాతారావు, ఉపాధ్యక్షుడిగా విల్లూరి మాధవ వెంకటరమణ, పులికాలువకు అధ్యక్షురాలుగా పిళ్లా విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా పొలమరశెట్టి వెంకట సూర్య మహాలక్ష్మినాయుడు, యల్లయ్యకాలువకు అధ్యక్షుడిగా బుద్ద మహాలక్ష్మినాయుడు, ఉపాధ్యక్షుడిగా పల్లి అప్పలరాజు, ఎన్నికయ్యారు. విజేతలకు ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు.

తుమ్మపాల: తుమ్మపాల నీటి సంఘం అధ్యక్షుడిగా కూటమి బలపరిచిన అభ్యర్థి పీలా వెంకట సీతారామ్, ఉపాధ్యక్షుడిగా చొప్పా రమణ ఎన్నికయ్యారు. అలాగే దిబ్బపాలెంలో సంఘానికి అధ్యక్షుడిగా మళ్ల జగన్నాథరావు, ఉపాధ్యక్షుడిగా విల్లూరి వెంకట సూరిఅప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



తుమ్మపాల నీటి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకట సీతారామ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

పరవాడలో...

పరవాడ: పరవాడ ఊర చెరువు అధ్యక్షుడిగా సిరపురపు సింహాచలం, ఉపాధ్యక్షుడిగా డెక్క చెల్లారావు ఎన్నికయ్యారు. భరణికం పెద్ద చెరువు అధ్యక్షుడిగా బొండా గోవింద, ఉపాధ్యక్షుడిగా పెదిశెట్టి వెంకట సత్యారావు ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారులు జి.రమణ, వై.అనిల్‌కుమార్, ఎస్‌డీ శ్యామ్‌సుందర్, రెడ్డి సందీప్ నియామకపు పత్రాలు అందజేశారు. నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లను జనసేన పరవాడ మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌వీ అంబేడ్కర్ పాల్గొన్నారు.



పరవాడ ఊరచెరువు సంఘం సభ్యులను అభినందిస్తున్న జనసేన మండల ఇన్‌చార్జి పంచకర్ల ప్రసాద్

కశింకోటలో...

కశింకోట: మండలంలోని ఆరు కేంద్రాల్లో నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కశింకోట-కాశీమదుం ఛానల్‌కు జనపరెడ్డి అప్పారావు అధ్యక్షుడిగా, నడిపల్లి పరమటయ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే వెదురుపర్తి ఛానల్‌కు కుకల రమణ, ఆరిగా అప్పారావు, బయ్యవరం పెద్ద ట్యాంకు ఛానల్ గూడెపు రామ, తూరుబిల్లి అప్పారావు, గొబ్బూరు చానెల్‌కు ఇందల రమణ, కాపుశెట్టి తాతారావు, పేరంటాలపాలెం ఛానల్‌కు బండారు శేషుబాబు, పువ్వల వెంకటస్వామి, ఉగ్గినపాలెం ఛానల్‌కు బద్ది గోవింద, తిర్రి వెంకట సత్యారావులను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరి కొంత డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.



కశింకోట మండలంలోని ఉగ్గినపాలెంలో గ్రోయిన్ అధ్యక్షుడు గోవిందరావుకు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీడీవో రవికుమార్, కూటమి నేతలు

సబ్బవరంలో...

సబ్బవరం: మండలంలోని 23 సాగునీటి చెరువులకు సంబంధించిన సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయ్యన్నపాలెం భూదేవి చెరువు సంఘం అధ్యక్షుడిగా దొగ్గ కనక చంద్రినాయుడు, బోదివలస నందమూరివాని చెరువు సంఘం అధ్యక్షుడిగా దారపు దేముడు, కంచిపాటు చెరువు సంఘం అధ్యక్షుడిగా బుదిరెడ్ల ఈశ్వరరావు, నారపాడు తమురు చెరువు సంఘానికి అధ్యక్షుడిగా జెట్టి అప్పలరాజు, ఇరువాడ బోనివానిచెరువు సంఘానికి అధ్యక్షుడిగా మామిడి అర్జున, మలునాయుడుపాలెం మావూళ్ల చెరువు సంఘం అధ్యక్షుడిగా గండి పెంటయ్య, సబ్బవరం పోతురాజు చెరువు సంఘం అధ్యక్షుడిగా కొటాన సన్నిబాబు, నల్లరేగులపాలెం విజయరామసాగరం చెరువు సంఘం అధ్యక్షుడిగా కాయిత రమణ, అంతకాపల్లి రాజుచెరువు అధ్యక్షుడిగా చిటిమిరెడ్డి అప్పలనాయుడు, పెద్దచెరువు సంఘం అధ్యక్షురాలుగా సబ్బవరపు లక్ష్మి, టెక్కలిపాలెం మునిడిబంద సంఘం అధ్యక్షుడిగా వర్రి అప్పలనాయుడు, పైడివాడ కంసాలబంద సంఘం అధ్యక్షుడిగా మజ్జి చంద్రశేఖర్, మొగలిపురం నేరేళ్లచెరువు సంఘం అధ్యక్షుడిగా బండారు దేముడు, మలునాయుడు చెరువు సంఘం అధ్యక్షుడిగా గురి సత్తిబాబు, పెదిబట్లవాని చెరువు సంఘం అధ్యక్షుడిగా పైల బంగారునాయుడు, గొటివాడ సూరపురాజు చెరువు సంఘం అధ్యక్షుడిగా సాలాపు సూరిబాబు, బాటజంగాలపాలెం బడిబంద సంఘం అధ్యక్షుడిగా తాడి పైడిరాజు, పేరయ్యదేవుడు చెరువు సంఘం అధ్యక్షులుగా దొగ్గ సింహాచలం, అమృతపురం రాజుచెరువు సంఘం అధ్యక్షుడిగా బోకం శ్రీరామమూర్తి, పుచ్చవాన చెరువు సంఘం అధ్యక్షుడిగా బోకం బాలకృష్ణ, హరప్ప చెరువు సంఘం అధ్యక్షులుగా బోకం పైడితల్లి, పెదగొల్లలపాలెం రాయపురాజు చెరువు సంఘం అధ్యక్షురాలుగా మజ్జి మంగమ్మ, బొబ్బిడి చెరువు సంఘం అధ్యక్షుడిగా ఉప్పులి అప్పారావు ఎన్నికయ్యారని రిటర్నింగ్ అధికారి జగదీశ్ తెలిపారు. ఈ ఎన్నికలను తహసీల్దార్ బి.చిన్నికృష్ణ పర్యవేక్షించారు.



సబ్బవరం పోతురాజు చెరువు సంఘం సభ్యుల విజయోత్సాహం

రోడ్డు విస్తరించారు.. వంతెన మరిచారు!

శిథిలావస్థలో గుల్లేపల్లి బ్రిడ్జి.. దశాబ్దాలుగా నిర్మించని వైనం

బిక్కుబిక్కుమంటూ వాహన చోదకుల ప్రయాణం

సబ్బవరం, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సబ్బవరం పాత రోడ్డు-గుల్లేపల్లి మార్గంలో వంతెన ప్రమాదకరంగా తయారైంది. ఈ రహదారి విస్తరించినప్పటికీ వంతెన నిర్మాణాన్ని గాలికొదిలేశారు. దాదాపు 15 ఏళ్లు ఈ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నా వినే నాథులే కరువయ్యారు.

సబ్బవరం మండల కేంద్రం నుంచి గుల్లేపల్లి, మొగలిపురం, మలునాయుడుపాలెం, ఎల్లుప్పి, బోదివలస, అయ్యన్నపాలెం గ్రామాలకు రాకపోకలకు ప్రధాన రహదారి ఇదే. విజయనగరం జిల్లా కొత్తవలస మండల కేంద్రానికి వెళ్లేందుకు సబ్బవరంతో పాటు అనకాపల్లికి కూడా ఇదే దగ్గర మార్గం. దీంతో ఇటీవల కాలంలో వాహనాల రద్దీ కూడా విపరీతంగా పెరిగిపోయింది. దీంతో ఇక్కడ అనేక ప్రమాదాలు సంభవించి చాలా మంది గాయాలబారిన పడుతున్నారు. అయినప్పటికీ ఎవరిలోనూ చలనం లేకపోతోంది. కొన్ని వాహనాలు బోల్తాపడి మరమ్మతుల బారినపడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రెండు పక్కలా మలుపులు, ఇరుకు బ్రిడ్జి, ఆపై శిథిలావస్థకు చేరడంతో వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ ప్రమాదభరితంగా ఉంటుందని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



పాతరోడ్డు-గుల్లేపల్లి గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరిన వంతెన ఇదే...

రోడ్డు విస్తరించినా బ్రిడ్జి వదిలేశారు..

వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నేతలు పాతరోడ్డు నుంచి గుల్లేపల్లికి 60 అడుగుల వరకు విస్తరణకు వీఎంఆర్‌డీఏ నిధులు మంజూరు చేయించారు. అదే రోడ్డులో ఉన్న ఈ శిథిల వంతెనను మాత్రం పట్టించుకోలేదు. పాత రోడ్డు నుంచి గుల్లేపల్లి రోడ్డు విస్తరణకు 2023 అక్టోబరు 10న వీఎంఆర్‌డీఏ నిధులు రూ.5.71 కోట్లతో అప్పటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ శంకుస్థాపన చేశారు. రెండు నెలలు క్రితం రోడ్డు విస్తరణ పనులు కూడా పూర్తయ్యాయి. రెండో విడతలో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అప్పటి అధికారులు తెలిపారు. కానీ మంజూరు చేయలేదు. తరువాత ప్రభుత్వం మారింది. దీంతో నేటికీ శిథిల బ్రిడ్జి సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది. ఈ విషయంపై వీఎంఆర్‌డీఏ ఈఈ (అప్పటి) మధుసూదన్‌ను సంప్రదించగా, బ్రిడ్జ్ డిజైన్ కోసం ఇంజనీరింగ్ శాఖకు పంపడం జరిగిందన్నారు. డిజైన్ పూర్తయిన తరువాత వీఎంఆర్‌డీఏ నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు.

ఆందోళన కలిగిస్తుంది



-పాపాన ఎల్లాజీరావు, ఎల్లుప్పి, సబ్బవరం

గుల్లేపల్లి వంతెనపై ప్రయాణం చేయాలంటేనే హడలిపోతున్నాం. ఇరుకుగా ఉండడంతో పాటు సుమారు 80 ఏళ్ల క్రితం బ్రిడ్జి నిర్మించడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరింది. మా గ్రామం వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. కూటమి నాయకులు ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేయాలి.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 21వ తేదీ వరకు జరిగే ఈ వారోత్సవాలను సుంకరమెట్ట జంక్షన్ వద్ద ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఒక యూనిట్ పొదుపు చేస్తే రెండు యూనిట్ల ఉత్పత్తికి సమానమని వివరించారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఉపయోగించి కరెంట్ పరికరాలు వాడుకోవాలని సూచించారు. విద్యుత్ ఆదా చేస్తే భావితరాలకు భరోసా ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ వారం రోజులు విద్యుత్‌ను ఏ విధంగా పొదుపు చేయాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, ఈఈ కె.రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్.రామకృష్ణ, డీటీ రమణారెడ్డి, కె.సూర్యప్రకాశరావు, పి.శ్రీనివాసరావు, విద్యుత్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షుడు ఎ.నూకరాజు, విద్యుత్ శాఖ ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ

అనంతరం సుంకరమెట్ట నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా ఎన్టీఆర్ జంక్షన్ వరకు విద్యుత్ పొదుపుగా వాడుకుందామని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

కొత్తపల్లిలో ఇరువర్గాల ఘర్షణ

దేవరాపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎ.కొత్తపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో సాగునీటి ఎన్నిక వాయిదా పడింది. ఎస్‌ఐ మల్లేశ్వరరావు సర్ది చెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. రెడ్డివాని, పెద్దివాని చెరువు సాగునీటి సంఘ ఎన్నికలకు సమయం మించిపోయిన తరువాత వచ్చిన వారిని పోలింగ్ అధికారి టి.అప్పారావు కేంద్రంలోకి అనుమతించలేదు. ఇరు వర్గాలకు చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో వెలుపల ఉండిపోయారు. లోన ఉన్నవారు బయట ఉన్న వారిని లోపలికి అనుమతిస్తేనే ఎన్నికలు జరగనిస్తామని భీష్మించారు. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. బయట ఉన్న ఓటర్లు కేంద్రం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. వివాదం సద్దుమనగక పోవడంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి డిప్యూటీ తహసీల్దార్ అప్పారావు ప్రకటించారు. అనంతరం ఆయన పోలింగ్ కేంద్రం నుంచి బయలు దేరుతుండగా వైసీపీ ఓటర్లు అతనిని అడ్డుకొనే ప్రయత్నం చేయగా ఎస్‌ఐ మల్లేశ్వరరావు జోక్యం చేసుకుని ఆయనను పంపించారు. టీడీపీ ఓటమి భయంతో ఎన్నిక వాయిదా వేయించారని వైసీపీ సర్పంచ్ చింతల వెంకటరమణ ఆరోపించారు.

మదర్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం



కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ

సబ్బవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సబ్బవరంతో పాటు పరసర మండలాల్లో మదర్ చారిటబుల్ ట్రస్టు పదేళ్లుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు పేర్కొన్నారు. ట్రస్టు కార్యాలయ ఆవరణలో శనివారం సుమారు 250 మంది నిరుపేద వృద్ధులకు రగ్గులు, ట్రస్టులో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి రుణం తీర్చుకునేందుకు ట్రస్టు ఏర్పాటు చేసి పదేళ్లుగా విశేషమైన సేవలు అందిస్తున్న అభినందనీయుడన్నారు. 15 రకాల సేవా కార్యక్రమాలు అందించడమే కాకుండా సుమారు రూ.5 కోట్లు విలువ చేసే తన సొంత స్థలం అనాథశ్రామం ఏర్పాటు చేస్తుండడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా చొక్కాకులను ట్రస్టు తరపున డైరెక్టర్లు సత్కరించారు. అనంతరం రగ్గులు, మహిళలకు ధ్రువపత్రాలను చొక్కాకుల అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకులు వి.సత్యగంగరాజు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ట్రస్టు డైరెక్టర్లు, పలువురు వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యంపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలుడు అదృశ్యమైనట్టు శనివారం అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. అచ్యుతాపురం మండలం హరిపాలెం గ్రామానికి చెందిన పొన్నా అభిరామ్ అనే 15 ఏళ్ల బాలుడ్ని స్థానిక గాంధీనగరం వేద పాఠశాలలో 12వ తేదీన చేర్పించారన్నారు. 13వ తేదీ ఉదయం నుంచి అదృశ్యమైనట్టు తెలుసుకున్న తండ్రి పవన్ కుమార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

11 మద్యం సీసాలు స్వాధీనం

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మపాల గ్రామం వద్ద ఓ వ్యక్తి నుంచి 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్ఐ సంతోశ్ కుమార్ తెలిపారు. మండలంలోని బవులవాడ గ్రామానికి చెందిన సేనాపతి జగ్గారావు తుమ్మపాలలో మద్యం కొనుగోలు చేసి స్వగ్రామానికి వెళ్తుండగా అనుమానం వచ్చి తనిఖీ చేయగా 11 మద్యం సీసాలు లభ్యమయ్యాయని చెప్పారు. వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

నేరేళ్ల చెరువు సంఘం ఎన్నికలపై విచారణ చేపట్టాలి

సబ్బవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొగలిపురం గ్రామంలో నేరేళ్లచెరువు సంఘం ఎన్నికలు నిర్వహణపై విచారణ చేయాలని వైసీపీ నేత గండి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలు పాటించకుండా నాయకుల ప్రోద్బలంతో ఎన్నికలు నిర్వహించారని, దీనిపై విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యడ్ల నాయుడు, బోకం శ్రవణ్, ఎస్.దేవుడు, గంగునాయుడు, తేజ, సోమునాయుడు, మంగయ్య పాల్గొన్నారు.

తీగలమెట్ట రోడ్డుకు మోక్షం

- రూ.40 లక్షలతో బీటీ రోడ్డు పూర్తి
- ఆంధ్రజ్యోతి ఎఫెక్టు



రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న పీఆర్ డిఈ

కొయ్యూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు తీగలమెట్ట బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది. రూ. 40 లక్షలతో నిర్మించిన ఈ రోడ్డును పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది శనివారం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. తీగలమెట్ట రోడ్డు నిర్మాణంపై 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు రావడంతో కలెక్టరు, ఐటీడీఏ పీవో స్పందించారు. వారి ఆదేశాలపై గత వారం రోజులుగా ఇంజనీరింగ్ సిబ్బంది ఈ రహదారిని రూ.40 లక్షల వ్యయంతో బీటీ మార్చారు. ఎట్టకేలకు బీటీ రోడ్డు పూర్తి కావడంతో తీగలమెట్టతోపాటు రహదారి ఆధారితంగా రవాణా సౌకర్యం పొందే మరో నాలుగు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

సీలేరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏపీ జెన్‌కో ఓఅండ్‌ఎం డివిజన్‌లో పారిశుధ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనంతోపాటు సెలవులు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఏపీ జెన్‌కో ఈఈ (సివిల్) శ్రీనివాసరెడ్డికి శనివారం వినతి పత్రమిచ్చారు. సీలేరు సివిల్ ఓఅండ్‌ఎం డివిజన్-1లో కాంట్రాక్టు కార్మికులు కాలనీలో ప్రతీ క్రాస్‌రోడ్డులో చెత్త, వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారన్నారు. వీరు చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో జీవించడం కష్టతరంగా మారిందన్నారు. ఈ స్థితిలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె సుభాన్, బి.లక్ష్మణరావు, టి విష్ణుకుమార్‌రాజు, లక్ష్మణ్, అబిబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి జోలికి వెళ్లొద్దు: ఎస్‌ఐ



గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ

ముంచంగిపుట్టు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గంజాయి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్‌ఐ జె.రామకృష్ణ అన్నారు. గంజాయి వలన కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి శనివారం మండల కేంద్రంలో ర్యాలీ , మానవహారం నిర్వహించారు. డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు, గంజాయి జోలికి వెళ్ళొద్దు, భవిష్యత్తును పాడు చేసుకోవద్దూ అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గంజాయి కారణంగా వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. గంజాయిని సేవించడంతో చిన్నవయసులోనే మృత్యుకౌగిలి చేరాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో ఇలాంటి వారిపై ఆధారపడి ఉన్న కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం చేయరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడుపల్లి, లోయలపాలెంలలో తీరిన తాగునీటి సమస్య



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణ

కొయ్యూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బూదరాళ్ల పంచాయతీ చౌడపల్లి, లోయలపాలెం గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారమైంది. శనివారం ఆయా గ్రామాలకు తాగునీరందించే ఈ పథకాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణ, గ్రామ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ ప్రారంభించారు. నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహకారంతో ఈ గ్రామాలకు భూమ్యాకర్షణ ద్వారా తాగునీరందించేందుకు రూ. 6 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఇన్ఫోసిస్ ఫౌండేషన్ రూ 5 లక్షలు, స్థానికులు మరో రూ. లక్ష సమకూర్చారు. ఈ రెండు గ్రామాల్లో 275 మంది జనాభాకు తాగునీటి సమస్య తీరింది. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సాయికృష్ణ, నవ నిర్మాణ సమితి ప్రాజెక్టు మేనేజర్ సన్యాసిరావు, రవికుమార్, టెక్నికల్ డైరెక్టర్ వేణుగోపాల్, ఎంపీటీసీ సభ్యుడు నారాయణ, వార్డు సభ్యుడు సంజీవ్, ప్రజలు పాల్గొన్నారు.



కొయ్యూరులో ధ్రువ పత్రాలందిస్తున్న రిటర్నింగ్ అధికారిణి విజయకుమారి



గుమ్మిరేవులో అధ్యక్షుడు నీలేంద్రంనకు ధ్రువ పత్రమిస్తున్న అధికారి

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

- అత్యధిక స్థానాల్లో కూటమి మద్దతుదారులు గెలుపు

కొయ్యూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం జరిగిన ఎనిమిది సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఈ సంఘాలన్నీ కూటమి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. చిన్నతరహా నీటిపారుదల శాఖ జేఈ రామకృష్ణ ప్రత్యేకాధికారిగా ఎన్నికలను పర్యవేక్షించారు. కొయ్యూరు సాగునీటి సంఘానికి సంబంధించి కించే రాజుపడాల్ ఛైర్మన్‌గా (కూటమి)కాకరి చిన్నారావు, వైస్ ఛైర్మన్‌గా సాగిన జోగులు, గడుతూరి జోగారావు, దిబ్బా రత్నకుమారి, వెలుగూరి వెంకటేశ్వరావు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. గంగవరంనకు సంబంధించి గొల్లపల్లి చిన్నారావు ఛైర్మన్‌గా, సాగిన వెంకటరావు వైస్ ఛైర్మన్‌గా, సాగిన బుజ్జిబాబు, శెట్టి కల్యాణం, కొసలార వరలక్ష్మి, లోతురాజు చిన్నారావు డైరక్టర్లుగా ఎన్నికయ్యారు. కించవానిపాలెం రిజర్వాయరుకు సంబంధించి నత్తూరి కన్నయ్యమ్మ ఛైర్మన్‌గా, పప్పుల సోములు వైస్ ఛైర్మన్‌గా, గోకిరి సీతమ్మ, ఎలుసూరి బాలయ్య, ఎలుసూరి సన్యాసిరావు, లోచల పొట్టయ్య డైరక్టర్లు గా సభ్యులు ఎంపిక చేశారు. గుడ్లపల్లి ఆనకట్టకు పొత్తూరు దేముడు ఛైర్మన్‌గా, లోచల సత్తిబాబు వైస్ ఛైర్మన్‌గా, నవరంగి వెంకటరావు, ఎలుసూరి రాజబాబు, సుర్ల పెద సోమరాజు, పొత్తూరు చిన్నబ్బాయి డైరక్టర్లుగా ఎన్నికయ్యారు. లుబ్బుర్తి జలాశయానికి లోత మల్లయ్య ఛైర్మన్‌గా, సాంబే రాజబాబు వైస్ ఛైర్మన్‌గా, లోత సన్యాసయ్య, కొర్రు వెంకన్న, చాప నారాయణరావు, లోతా చిన్నారావు డైరక్టర్లుగా ఎన్నికయ్యారు. శరభన్నపాలెం కోటిబంద సంఘానికి గుర్రం మల్లేశ్వరావు ఛైర్మన్, పనసల చిన్నారావు వైస్ ఛైర్మన్ రత్నాల రామకృష్ణ, బర్లోకు లింగమ్మ, లోత కన్నబాబు, కించే గోవిందరావు డైరక్టర్లుగా ఎన్నికయ్యారు. రామన్నపాలెం సాగునీటి సంఘానికి పల్లి నూకరాజు ఛైర్మన్, చిన్ని కల్యాణం వైస్ ఛైర్మన్, మచ్చుల చిన సోములు, శనగల బ్రహ్మం, నేమాని సింహాచలం, కవలదార మల్లేశ్ డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ములకలపాడులో వంతల రామారావు ఛైర్మన్, దలె రమేశ్, వైస్ ఛైర్మన్‌గా దలె రాంబాబు, గొడుగు పాపయ్యమ్మ, దలె చిన్నబ్బాయి, దలె చిన్నయ్యమ్మ డైరెక్టర్లుగా ఎంపికయ్యారు.

డుంబ్రిగుడలో రెండు సంఘాలకు ఎన్నిక

డుంబ్రిగుడ: మండలంలోని కొర్రాయి, గుంటగన్నెల, గసభ పంచాయతీల్లో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కొర్రాయి పంచాయతీలో అధ్యక్షుడిగా కె. కుమోన్, ఉపాధ్యక్షుడిగా ధర్మనాయుడు. గుంటగన్నెల పంచాయతీ అధ్యక్షుడిగా వంతల గురు, ఉపాధ్యక్షుడిగా గొల్లోరి హరి, మరో పదిమందిని డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ ఆయకట్టుపరిధిలో రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సాగునీటి సంఘాలకు ఎన్నికైన ప్రతినిధులను కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ ప్రధానకార్యదర్శి స్వామి, పార్టీ కార్యదర్శి చిన గెన్ను, సర్పంచ్ కొములునాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెక్కలమద్ది, గుమ్మిరేవుల్లో..

సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ చెక్కలమద్ది, గుమ్మిరేవుల పంచాయతీల్లో శనివారం నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చెక్కలమద్దిలో ఆరుగురు పోటీ పడగా ఇందులో కూటమి మద్దతుదారుడు గొర్లి బరసయ్య అధ్యక్షుడిగా, వైసీపీ మద్దతుదారుడు గొర్లి రామయ్య ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గుమ్మిరేవులలో కూటమి నాయకులు మద్దతుదార్లు ముర్ల నీలేంద్రం అధ్యక్షుడిగా, ముర్ల గోపాలకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నిక అధికారులు ఏవో మధుసూధన్, ఈఓ పీఆర్‌డీ పాపారావు తెలిపారు. నీటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీలేరు ఎస్‌ఐ రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అరకులోయ: పెదలబుడు పంచాయతీ పరిధి గరడగుడ చిన్నగెడ్డ ఆయకట్టు సాగునీటి సంఘం ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా బోయిదొన్ను, ఉపాధ్యక్షుడిగా కుర్ర డొంబు, డైరెక్టర్లుగా జన్ని ధర్మ, కిల్లో సోమర, దుంబరి భగవాన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెదలబుడు సర్పంచ్ దాసుబాబు వీరికి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గరుడ చిన్నగడ్డ ఆనకట్ట పరిదిలో ని ప్రతీ రైతు సాగుభూమికి సాగునీరు అందేలా కృషి చెయ్యాలన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: మండలంలోని నాలుగు చోట్ల సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. పెదకోట, పినకోట పంచాయతీల్లో ఏకగ్రీవమయ్యాయి.. పెదకోట నుంచి ఛైర్మన్‌గా కివర్లబారికి కృష్ణమూర్తి (కూటమి), వైస్‌ఛైర్మన్‌గా కూడ జోగులు (వైసీపీ), పినకోట నుంచి ఛైర్మన్‌గా సలుగు కొండబాబు (వైసీపీ) వైస్ ఛైర్మన్ జాకేరు మత్స్యరాజు (వైసీపీ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమ్మకోట పంచాయతీలో ఛైర్మన్ గొండ రామకృష్ణ (వైసీపీ), వైస్ ఛైర్మన్‌గా అంటపర్తి పెంటయ్య (వైసీపీ) ఎనుకున్నారు. భీంపోల్ పంచాయతీ సరియాపల్లి సాగునీటి సంఘానికి ఛైర్మన్‌గా శెట్టి వెంకటరమణ (వైసీపీ), వైస్ ఛైర్మన్‌గా జేష్ఠ వెంకటరమణ (సీపీఎం) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కూటమి బలపర్చిన అభ్యర్థులు విజయం

చింతపల్లి: మండలంలో సాగునీటి సంఘ ఎన్నికల్లో కూటమి మద్దతుదారులు గెలపొందారు. చౌడుపల్లిలో అధ్యక్షుడిగా కంటా రమణ మూర్తి, ఉపాధ్యక్షుడిగా కోరాబు కరుణానిధి, సిరిపురంలో అధ్యక్షుడిగా దొంగబంటి బాలమురళి, ఉపాధ్యక్షుడి కూడ బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజంగి నీటి సంఘం ఎన్నికల్లో సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైనప్పటికి అధ్యక్షులు ఎన్నిక పోటీ జరిగిం ది. అధ్యక్షులుగా బోనంగి బాలయ్య పడాల్, మొస్య సత్తిబాబు పోటీ చేశారు. వీరిలో బాలయ్యపడాల్ ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా తమర్బ విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. కూటమి అభ్యర్థులు విజయంపై టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఉపతహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్‌ఎంఐ ఏఈఈ లోకేశ్, ఎన్నికల అధికారులు పీఆర్ ఏఈఈ బాలకిశోర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్‌రామ్, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కొర్రాయి సంఘ అధ్యక్షుడిగా కుమోన్



గరడగుడ చిన్నగెడ్డ సంఘానికి ఎన్నికైన ప్రతినిధులు



చౌడుపల్లిలో అధ్యక్షులు కంటా రమణమూర్తి

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన



బిల్లులను దహనం చేస్తున్న సీపీఎం నేతలు

అరకులోయ, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) 14: సామాన్య గృహ వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం మోపడం తగని అల్లూరి జిల్లా గిరిజన సంఘం, సీపీఎం నాయకులు బాలదేవ్, రామారావు అన్నారు. శనివారం అరకులోయ నాలుగురోడ్ల కూడలిలో విద్యుత్ బిల్లులు పెంపును నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా విద్యుత్ బిల్లలను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో విద్యుత్‌చార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగిస్తోందని ఆరోపించారు.

చెరువులవేనం వ్యూపాయింట్ సందర్శన



చెరువులవేనంలో మంచు అందాలను తిలకిస్తున్న డ్వామా పీడీ విద్యాసాగర్

చింతపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకశ్మీర్ లంబసింగికి సమీపంలోనున్న చెరువులవేనంలో కల్పిస్తున్న సౌకర్యాలు పర్యాటకులకు ఎంతో మేలు చేకూరుతోందని డ్వామా పీడీ డాక్టర్ డీవీ విద్యాసాగర్ అన్నారు. శనివారం ఉదయం చెరువులవేనం వ్యూపాయింట్‌ని పీడీ సందర్శించారు. ఈసందర్భంగా ప్రకృతి అందాలను కొనియాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పర్యాటకుల సౌకర్యార్థం వ్యూపాయింట్, మరుగుదొడ్లు నిర్మించడం ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. స్థాని క గిరిజనులకు ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీవో రాజు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుతో భవిష్యత్తుకు వెలుగు

- ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జీఎన్.ప్రసాద్



పాడేరులో విద్యుత్ పొదుపుపై అవగాహన ర్యాలీ

పాడేరు, డి సెంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను పొదుపు చేసి భవిష్యత్తుకు వెలుగులు నింపాలని ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ జీఎన్ ప్రసాద్ పిలుపునిచ్చారు. విద్యుత్ పొదుపు వారోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్‌ను ఆదా చేయడం ఎంతో ముఖ్యమని, ప్రతి వినియోగదారులు ఈ విషయంలో సహకరించాలని ఆయన కోరారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా తమ సిబ్బంది గ్రామాల్లోని వినియోగదారులకు విద్యుత్ పొదుపు అ వగాహన కల్పిస్తారన్నారు. ఈ సందర్భంగా పట్టణవీధుల్లో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎస్‌ఎం అప్పారావు, ఏడీఈ డి.భాస్కరరావు, ఏఈలు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ లైన్‌మేన్‌లు, సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

తాగు నీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపన

గూడెంకొత్తవీధి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రింతాడ పంచాయతీ దుచ్చరిపాలెంలో రక్షిత మంచి నీటి పథకం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందుల దృష్ట్యా రూ. 4 లక్షల పంచాయతీ నిధులతో రక్షిత మంచి నీటి పథకం నిర్మిస్తున్నామన్నారు.. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు బొబ్బిలి వెంకటరావు, పి. చంటిబాబు, గుంటా లక్ష్మణ్, జి.శంకర్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థిని మృతిపై ధర్నా



ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నేతలు

పాడేరు రూరల్, డి సెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం తాటిపర్తి ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థిని సత్యవతి మృతిని నిరసిస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఐటీడీ ఏ ఎదుట ధర్నా చేపట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని సత్యవతి మృతికి కారణమైన హెచ్‌ఎం, వార్డెన్‌లపై అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్రా రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నేతలు జగదీశ్, వాసు, అమోష్ పాల్గొన్నారు.

జీవో 3 సాధనకు ఆదివాసీలు సమష్టిగా పోరాడాలి

- అరకు ఎంపీ తనుజరాణి



సమావేశంలో మాట్లాడుతున్న అరకు ఎంపీ తనుజరాణి

చింతపలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గిరిజనులకు శతశాతం రిజర్వేషన్ కల్పించే జీవో 3 సాధనకు ఆదివాసీలు ఐక్యతగా పోరాడాలని అరకు ఎంపీ తనుజరాణి పిలుపునిచ్చారు. శనివారం చౌడుపల్లిలో సబ్ డివిజన్ వాల్మీకి సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి ఆత్మీయ సమ్మేళనం-3 కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీగా ఎన్నికై పార్లమెంట్ తొలి సమావేశంలోనే జీవో 3 అవశ్యకతను ప్రస్తావించానన్నారు. ఈజీవో సాధనకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఏకం కావాల్సిన అవసరముందన్నారు. గిరిజన ప్రాంతంలో ఆదివాసీ చట్టాలు, హక్కులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. భావితరాలకు ఆదివాసీ చరిత్రను తెలియజేయాలన్నారు. బాల్యం నుంచే పిల్లలకు ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. అనంతరం చిన్నారులు, యువతీ, యవకులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి, జీసీసీ డైరెక్టర్ వంపూరు గంగులయ్య, కొయ్యూరు జెడ్పీటీసీ సభ్యుడు వార నూకరాజు, మాజీ ఎంపీపీ రమణమూర్తి, పెదబయలు జెడ్పీటీసీ సభ్యుడు కూడా బొంజిబాబు,మాజీ ఎంపీపీ చల్లంగి ఉమామహేశ్, గంగవరం జెడ్పీటీసీ బేబీరాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దురియా పుష్పలత, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జల్లి హలియారాణి, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఓంద్రు రామ్మూర్తి, కిముడు రామరావు, కొక్కుల రామారావు, రాజయ్య, బాకా సత్యనారాయణ, ఉగ్రంగి లక్ష్మణరావు, ముక్కలి కామేశ్వరరావు, పసుపులేటి వినాయకరావు, యూవీ గిరి, దేవూరి శశి కుమార్, కుడుముల కాంతారావు, వెంకటరమణ, వసుపరి చిన్నారావు, కంఠా బాలక్రిష్ణ, మోరి రవి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్



అడ్డుమండలో నీటి సంఘం నేతలను అభినందిస్తున్న జీసీసీ ఛైర్మన్

హుకుంపేట: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలో పెదగరువు, అడ్డుమండలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైన సాగు నీటి సంఘాల ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులకు అవసరమైన రాయితీ విత్తనాలు, యంత్రాల ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. సాగునీటి సదుపాయాల కల్పనలో భాగంగా మైక్రో ఇరిగేషన్‌కు ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. సాగునీటి ఎన్నికల్లో సైతం కూటమి మద్దతుదారులు విజయం సాధించడం ఆయన హర్షం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో జీసీసీ మాజీ ఛైర్మన్ శెట్టి లక్ష్మణుడు, టీడీపీ నేతలు సాగర సుబ్బారావు, ఎస్.సూర్యాకాంతం, పాండురంగస్వామి, వాసుదేవరావు, వెంకటరావు, అచ్చిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేటలో రెండు సంఘాలు ఏకగ్రీవం

మండలంలో పెదగరువు, అడ్డుమండ సాగునీటి సంఘాలు ఏక గ్రీవమయ్యాయి. పెదగరువు నీటి సంఘం అధ్యక్షుడిగా కిల్లో కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొర్రా ధామోదర్‌తో పాటు మరో నలుగురు డైరెక్టర్లను, అడ్డుమండ నీటి సంఘం అధ్యక్షుడిగా మజ్జి కైలాసరావు, ఉపాధ్యక్షుడిగా ఓలేసు బొంజుబాబు, నలుగురు డైరెక్టర్లను ఏకగ్రీవమయ్యారు.

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా: డీఎస్పీ



క్రైమ్ రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్

చింతపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): గంజాయి రవాణా నియంత్రణపై ప్రత్యేక నిఘా సారించాలని స్థానిక డీఎస్పీ షేక్ షహబాజ్ అహమ్మద్ ఆదేశించారు. శనివారం డీఎస్పీ అన్నవరం పోలీసు స్టేషన్‌ని తనిఖీ చేశారు. క్రైమ్ రికార్డులు, స్టేషన్ భద్రత, పోలీసుల విధులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయిని ఒడిశా నుంచి దిగుమతి చేసుకుని స్మగ్లర్లు గిరిజన ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. గిరిజన గ్రామాలు ఒడిశాకు ఆనుకుని ఉండడంతో రవాణాకు పలు అడ్డదారులను ఎంచుకుంటున్నారన్నారు. అన్నవరం స్టేషన్ పరిధిలో పలు మార్గాల ద్వారా స్మగ్లర్లు గంజాయి రవాణాలో పట్టుబడిన కేసులు అధికంగా ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో కట్టడి చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే మావోయిస్టుల కార్యకలాపాలపై దృష్టి సారించాలన్నారు. వ్యక్తిగత భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎం. వినోద్‌బాబు, అన్నవరం ఎస్సై జి. వీరబాబు పాల్గొన్నారు.

83 మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు



గెమ్మెలి పీహెచ్‌సీలో చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

జి.మాడుగుల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పలు గ్రామాలకు చెందిన 83 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్టు గెమ్మెలి పీహెచ్‌సీ వైద్యాధికారి కె. బాబ్జీ తెలిపారు. శనివారం మొత్తం 87 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోగా ఇందులో 83 మందికి విజయవంతంగా ఆపరేషన్లు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు చైతన్య, హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

తాబేలుగుమ్మి నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



ఎన్నికైన నీటి సంఘం సభ్యులతో ఎన్నికల అధికారిణి స్వాతి

జి.మాడుగుల: మండలంలోని కె.కోడాపల్లి పంచాయతీ తాబేలుగుమ్మి నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీమైనట్టు ఎన్నికల అధికారిణి బి. స్వాతి తెలిపారు. మండలంలో ఏకైక ఈ సాగునీటి సంఘానికి టీడీపీ బలపరిచిన పలాసి పెంటయ్య అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా కొండపల్లి పినయ్య ఎన్నికయ్యారు. సభ్యులుగా పలాసి నూకరాజు, మఠం శ్రీహరి, పలాసి పిన్నయ్య, కామేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వి. కొండలరావు, కె. కల్యాణం, స్థానిక సర్పంచ్ ఎం. చిలకమ్మ, నాయకులు చిరంజీవినాయుడు, ఆర్.కొండబాబు, ఎస్.సూరిబాబు, అప్పన్నదొర, ఎం.రామరాజు, పి. కొండబాబు, సన్యాసిరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'వైద్య సిబ్బందిపై దాడులు దారుణం'



ఐటీడీఏ ఎదుట ఆందోళన చేస్తున్న వైద్య సిబ్బంది

పాడేరురూరల్, డి సెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తమపై దాడులను అరికట్టాలని వైద్య సిబ్బంది డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. జిల్లాలోని మారేడిమిల్లి పీహెచ్‌సీలో ప్రభావతి అనేక వైద్య ఉద్యోగిపై అకారణంగా బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేశాడన్నారు. అతడ్ని కఠినంగా శిక్షించాలని వైద్య సిబ్బంది డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్య సిబ్బంది రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం నేతలు జి. భూలోకమ్మ, దానమ్మ, సరోజిని, కృష్ణవేణి, కాసులమ్మ, బేబీరాణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన చలి

ముంచంగిపుట్టు/ సీలేరు డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీలో రోజురోజుకు చలి ఎక్కువవుతోంది. ముంచంగిపుట్టు శనివారం ఉదయం 10 గంటల వరకు మంచు తెరలు వీడలేదు. ఎదురెదురుగా వచ్చే వాహనాలు సమీపంలోకి వస్తేకానీ గుర్తించలేని పరిస్థితి నెలకొంది. దీంతో పట్టపగలు లైట్ల వెలుగులో వాహన రాకపోకలుసాగాయి. సాయంత్రం నాలుగు నుంచే చలి మొదలైంది. సంతల్లో రగ్గులు, స్వెట్టర్లు, మంకీ కేప్‌లు తదితర ఉన్ని వస్త్రాలు జోరుగా విక్రయాలు సాగుతున్నాయి. జీకేవీధి మండలం సీలేరులో శనివారం దట్టంగా పొగమంచు అలముకుంది. ఉదయం తొమ్మిది గంటలైనా మంచు తెరలు తొలగిపోలేదు. ఇటీవల బంగాళాఖాతంలో నెలకొన్న తుపాన్ ప్రభావంతో సీలేరులో ఉష్ణోత్రలు తక్కువగా నమోదయ్యాయి. అయితే, శనివారం తెల్లవారుజామునుంచి సీలేరు పరిసర ప్రాంతాల్లో విపరీతంగా పొగమంచు కురుస్తూ చలి తీవ్ర రూపం దాల్చించింది.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు

నర్సీపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): శివపురంలోని అభయాంజనేయస్వామి ఆలయ కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. ఆలయం ఆవరణలో కౌన్సిలర్లు, పెద్దల సమక్షంలో శనివారం జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా చింతకాయల రాజేశ్, అధ్యక్షుడిగా రుత్తల తాతీలు, కార్యదర్శిగా బొత్స నూకరాజు, కోశాధికారిగా కామిరెడ్డి సత్యనారాయణను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు, టీడీపీ నాయకుడు పైల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రైతుకు సత్కారం


ఉత్తమ రైతును సత్కరిస్తున్న అధికారులు

నర్సీపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో ఉత్తమ రైతుగా ఎంపికైన ధర్మసాగరం గ్రామానికి చెందిన సుకల అప్పలనాయుడును శనివారం సత్కరించారు. మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన వరి వంగడాలను ఆయన సాగు చేస్తున్నారు. పొలంబడిలో క్రమం తప్పకుండా హాజరుకావడం, సహచర రైతులకు మెలకువలు చెప్పడంలో ముందుంటారు. అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఈఅవార్డును శుక్రవారం ఏడీ శ్రీదేవికి అందించగా, ధర్మసాగరంలో జడ్పీటీసీ సుకల రమణమ్మ నుంచి శనివారం అప్పలనాయుడు అందుకున్నారు. ఈ సందర్భంగా అతన్ని అధికారులు సత్కరించారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో సబ్ రిజిస్ట్రార్‌కు పతకాలు


పతకాలందుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి

చోడవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ రాష్ట్ర అథ్లెటిక్స్ మీట్‌లో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారిణి జి. గీతాలక్ష్మి సత్తాచాటి రెండు పతకాలు సాధించారు. కృష్ణా జిల్లా గుడివాడలో శనివారం నిర్వహించిన 44వ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో గీతాలక్ష్మి లాంగ్ జంప్‌లో నిలిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించారు. షాట్‌పుట్‌లో తృతీయ స్థానంలో నిలిచి కాంస్యం కైవసం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మిని స్థానిక ప్రముఖులు అభినందించారు.


నర్సీపట్నం: రావణాపల్లి అధ్యక్షుడు రాజేశ్వరరావు, కూటమి నేతల విజయోత్సవాలు

నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎక్కువ స్థానాల్లో ఏకగ్రీవాలు అయ్యాయి. కూటమి పార్టీల మద్దతుదారులు హవా సాగించారు.

నర్సీపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావణాపల్లి రిజర్వాయర్ సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల అధికారి సుగుణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎన్నికకు వైసీపీ నుంచి నామినేషన్లు వేయకపోవడంతో టీడీపీ మద్దతుదారుల ఎన్నిక ఏకపక్షమైంది. ఈ సంఘంలో 725 ఓటర్లు ఉన్నారు. ఇతర పార్టీల నుంచి నామినేషన్‌లు వేయకపోవడంతో టీడీపీ మద్దతు దారులు వేసిన నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు నిర్ధారించుకొని సంఘం ప్రాదేశిక సభ్యులుగా వంటాకుల సత్యనారాయణ(గబ్బాడ), లాలం వెంకటరమణ(బలిఘట్టం), మాకిరెడ్డి గౌరీరామనాథ్ (నీలంపేట), రుత్తల రాజేశ్వరరావు(నర్సీపట్నం), లాలం అప్పలనాయుడు(పాతలక్ష్మీపురం), నాగులాపల్లి గోవిందరావు(చెట్టుపల్లి) ఎన్నికైనట్టు ప్రకటించారు. సభ్యులంతా కలిసి అధ్యక్షుడిగా రుత్తల రాజేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా నాగులాపల్లి గోవింద్‌ను ఎన్నుకున్నారు.

గొలుగొండలో...

గొలుగొండ/కృష్ణాదేవిపేట: మండలంలోని ఎనిమిది నీటి సంఘాల ఎన్నికలు


గొలుగొండ: ఎరకంపేటలో ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న ఆర్డీవో రమణ

మెజారిటీ స్థానాల్లో ఏకగ్రీవాలు.. కూటమి మద్దతుదారుల హవా

ఏకగ్రీవంగా జరిగాయి. పాతమల్లంపేటలో చెలమయ్య ఆనకట్టుకు చైర్మన్‌గా రాయపురెడ్డి నరసింహమూర్తి, వైస్ చైర్మన్‌గా భీమిరెడ్డి నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. అలాగే తుపాకీ డామ్‌కు ఆర్.నాగేశ్వరరావు, జాజుల నరసింహమూర్తి, ధారగెడ్డకు జి.నానాజీ, పి.పార్వతి, చిట్టంపాడు ఆనకట్టుకు ఆర్.చిన్నయ్యనాయుడు, సిహెచ్.జోగినాయుడు, ముంగర్లపాలెం ఆనకట్టుకు వి.కన్నయ్యనాయుడు, డి.అప్పలనాయుడు, కె.మల్లంపేట ఆనకట్టుకు కె.సన్యాసినాయుడు, వండా రామకృష్ణ, ఎరకంపేటకు కూరాకుల రమణ, గుమ్మిడి చినబ్బాయిలను చైర్మన్, వైస్ చైర్మన్లుగా ఎన్నుకున్నారు. వీరంతా టీడీపీ మద్దతుదారులు కావడం విశేషం. ఎరకంపేటలో ఎన్నిక ప్రక్రియను ఆర్డీవో వీవీ.రమణ పరిశీలించారు. అలాగే ఏఎల్‌పురం ఇసుకకట్టు కాలువ చైర్మన్‌గా చింతల స్వామినాయుడు, వైస్ చైర్మన్‌గా చిటికెల రామకృష్ణ ఎన్నికయ్యారు. పాతకృష్ణాదేవిపేటలో బంగారంపేట సాగునీటి కాలువకు మువ్వల సత్తిబాబు, అనిశెట్టి సత్య, సిహెచ్.నాగాపురం రాళ్లకట్టుకు కె.సూరిబాబు, అప్పన నాగేశ్, కొంగసింగికి కె.సత్యనారాయణ, ఎ.వరహాలు


కృష్ణాదేవిపేట: నాగాపురం చైర్మన్, వైస్‌చైర్మన్‌తో కూటమి నాయకులు, డైరెక్టర్లు

బాబు, విప్పలపాలెం సంఘానికి గొర్లి సత్యనారాయణ, గాధం నాగేశ్వరావును చైర్మన్, వైస్‌చైర్మన్లుగా ఎన్నుకున్నారు. వీరంతా టీడీపీ మద్దతుదారులు కాగా, కొన్ని చోట్ల వైసీపీ మద్దతుదారులకు డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఎన్నికలను తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీరోజీ పర్యవేక్షించారు.

మాకవరపాలెంలో...

మాకవరపాలెం: మండలంలోని ఎనిమిది సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బయ్యవరం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా జి.రాజబాబు, ఉపాధ్యక్షుడిగా జి.వెంకునాయుడు ఎన్నికయ్యారు. అలాగే పైడిపాల సంఘానికి బోడ్డు దేముడు, పైల గోవింద, తాడపాల-తూటిపాల సంఘానికి గనిశెట్టి రామారావు, కొల్లు రామునాయుడు, జి.కోడూరు సంఘానికి ఆర్.కల్యాణ చక్రవర్తి, వేగి వెంకటరమణ, బూరుగుపాలెం సంఘానికి పోలిరెడ్డి జోగిబాబు, కైసర్ల సత్యనారాయణ, తామరం-మాకవరపాలెం సంఘానికి ద్వారపురెడ్డి పార్వతి, రుత్తల వెంకటరమణ, పాపయ్యపాలెం సంఘానికి కశిరెడ్డి తాతాజీ, అశోక్, గిడుతూరు-మల్లవరం సంఘానికి ఎస్‌వీ.కన్నందొర, మిడతాన గౌరినాయుడును అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దామోదరనాయుడు ఆధ్వర్యంలో పోలీసు నిర్వహించారు.


నాతవరం: ఎన్నికల ధ్రువపత్రం అందుకుంటున్న గొలుగొండపేట అధ్యక్షుడు, డైరెక్టర్లు

నాతవరంలో...

నాతవరం: మండలంలో పది మేజర్ సాగునీటి సంఘాలు, ఏడు మైనర్ సాగునీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా టీడీపీ మద్దతుదారులు ఎన్నికయ్యారు. ఇక డైరెక్టర్ల ఎన్నిక లాంఛనమైంది. తాండవ రిజర్వాయర్ మేజర్ సాగునీటి సంఘాల్లో గొలుగొండపేటకు కరక సత్యనారాయణ, పైల లక్ష్మణమూర్తి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే వల్సంపేటకు మిడతాన ప్రసాద్, గొర్లి రాంబాబు, నాతవరానికి పారుపల్లి వరహాలబాబు, పైల అప్పలనాయుడు, ఎంబీపట్నానికి రాయపురెడ్డి రమణ, నిర్జోగి వెంకటరమణ, గన్నవరానికి రొంగల వెంకటస్వామి, బండారు చినసత్తిబాబు, చమ్మచింతకు పంచాడ సన్యాసియ్య, అపన్న జోగారావు, గునుపూడికి సబ్బవరపు దేముడు, పోలుపర్తి నాగేశ్వరరావు, పీకే గూడెంకు అచ్చింత రమణ, సుర్ల అర్జునబాబు, శృంగవరానికి ఉలబాల బాపిరాజు, ఉలబాల రాజుబాబు, మన్యపురట్లకు అపన్న దివాణం, గోపల్లి నగేశ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే ఏడు మైనర్ సాగునీటి సంఘాల్లో కొత్తూరుకు గాడి చినబాబు, కె.అప్పలనాయుడు, వెదురుపల్లికి పారువల్లి సన్యాసినాయుడు, పంచాడ పోతురాజు, ఎం.బెన్నవరానికి నటిగట్ల సత్తిబాబు, కూంద్రపు మల్లయ్య, చమ్మచింతకు మైనం సత్యనారాయణ, అప్పన దివాణం, వైడీపేటకు అల్లు స్వామినాయుడు, పైల రామారావు, వైడీపేట ఎర్రిగెడ్డ రిజర్వాయర్‌కు రంబా సత్యనారాయణ, బోత్సా నాయుడు, మల్లవరానికి రొంగల శ్రీనివాసరావు, గుడపర్తి సత్తిబాబు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


మాకవరపాలెం: బూరుగుపాలెం అధ్యక్షుడికి మంజూరు పత్రం అందిస్తున్న ఎంపీడీవో

లోక్ అదాలత్‌లతో సత్వర పరిష్కారం

9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. రత్నకుమార్

చోడవరం, సెప్టెంబరు14: కేసుల సత్వరపరిష్కారానికి లోక్ అదాలత్‌లు చక్కని పరిష్కారమార్గమని స్థానిక 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కె. రత్నకుమార్ సూచించారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా కక్షిదారులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన లేక చాలామంది చిన్నచిన్న తగాదాలతో జైలు పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వి. గౌరీశంకరావు, జూనియర్ సివిల్ జడ్జి ఆర్. రమేశ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శు లు కాండ్రేగుల డేవిడ్, గొర్లె కృష్ణవేణి, న్యాయవాదులు పైడిరాజు, శివప్రసాద్, సీఐ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

400 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం

చోడవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): బుచ్చెయ్యపేట మండలం గొర్లెపాలెం శివారున సారా బట్టీలపై శనివారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించి 400 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సీఐ పాపినాయుడు, ఎస్ఐ ఎం. శేఖరం, హెచ్‌సీ అప్పారావు పాల్గొన్నారు.

28 మద్యం సీసాలు స్వాధీనం

చోడవరం: పట్టణంలో బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 28 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ ఎం. శేఖరం శనివారం తెలిపారు.

ఆలయ గోపురం పనులు ప్రారంభం

మాడుగుల: స్థానిక శ్రీ దేవి ఆలయం గోపురం పనులను శనివారం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు శ్రీనాధు శ్రీనివాసరావు ప్రారంభించారు. సివిల్ అండ్ ఆర్టీసీ, ఆటో మోటార్స్ యూ నియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి ప్రసాదరావు, సభ్యులు కొండలరావు, నర్సింహమూర్తి, ఎల్లారావు, గణేష్, కొండాజీ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఇరువర్గాల ఘర్షణ

» నిలిచిన సాగునీటి ఎన్నిక


దేవరాపల్లిలో ఎన్నికైన సభ్యులతో మాజీ ఎంపీపీ భాస్కరరావు తదితరులు

దేవరాపల్లి: మండలంలోని ఏ.కొత్తపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో సాగు నీటి ఎన్నిక వాయిదా పడింది. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లు అనుమతించే విషయంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య వివాదం నెలకొంది. ఎస్.ఐ. మల్లేశ్వరరావు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా ఫలితంలేకపోయింది. రెడ్డివాని, పెద్దివాని చెరువు సాగునీటి సంఘ ఎన్నికల ప్రక్రియ హైస్కూల్‌లో శనివారం 8 గంటలకు ప్రారంభమయింది. సమయం మించి పోయిన తరువాత వచ్చిన వారిని పోలింగ్ అధికారి టి.అప్పారావు కేంద్రంలోకి అనుమతించలేదు. ఇరు వర్గాలకు చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో వెలుపల ఉండిపోయారు. లోన ఉన్నవారు బయట ఉన్న వారిని లోపలికి అనుమతిస్తేనే ఎన్నికలు జరగనిస్తామని భీష్మించారు. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. బయట ఉన్న ఓటర్లు కేం ద్రం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. వివాదం సద్దుమనగక పోవడంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి డిప్యూటీ తహసీల్దార్ అప్పారావు ప్రకటించారు. అనంతరం ఆయన పోలింగ్ కేంద్రం నుంచి బయలు దేరుతుండగా వైసీపీ ఓటర్లు అతనిని అడ్డుకొనే ప్రయత్నం చేయగా ఎస్.ఐ మల్లేశ్వరరావు జోక్యం చేసుకుని ఆయనను పంపించారు. టీడీపీ ఓటమి భయంతో ఎన్నిక వాయిదా వేయించారని వైసీపీ సర్పంచ్ చింతల వెంకటరమణ ఆరోపించారు. సర్పంచ్ రెచ్చ గొట్టడంతతోనే ఎన్నికలు నిలిచిపోయినట్టు టీడీపీ నాయకుడు పెద్దాడ వెంకటరమణ పే ర్కొన్నారు. కాగా మండలంలో ఉయ్యాలచిం తగెడ్డ నీటి సంఘ ఎన్నికల్లో 12 సెగ్మెంట్‌లకు 11 డైరెక్టర్లను టీడీపీ కైవసం చేసుకుంది. గుల్లిపల్లి మురళిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరావు, ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు అభినందించారు. కలిగొట్ల బ్రాంచి చానల్‌లో రెండు సెగ్మెంట్‌లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎం.అలమండ కొత్త కాలువ సంఘం టీడీపీ కైవసం చేసుకుంది. తెనుగుపూడి రాజ చెరువు నీటి సంఘం అధ్యక్షుడుగా టీడీపీకి చెందిన పెంట కోట అప్పలనాయుడును ఎన్నుకున్నారు.

నేడు తూర్పుకాపుల వన సమారాధన

చోడవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్డూరులో ఆదివారం తూర్పుకాపు వనసమారాధన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్టు తూర్పుకాపుసంక్షేమ సంఘం, కాపు రాక్స్ నాయకులు ఆకుల రమేష్ శనివారం తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాకు చెందిన అన్ని పార్టీలకు చెందిన తూర్పు కాపు నాయకులు హాజవుతున్నారన్నారు.


విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు


దిబ్బపాలెంలో డైరెక్టర్ స్థానానికి నామినేషన్ వేస్తున్న దారపు మండేలు

సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులదే హవా

చోడవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాగునీటి సంఘం ఎన్నికల్లో తెలుగుదేశం మద్దతుదారులు విజయం సాధించారు. మూడు మీడియం, 18 మైనర్ సంఘాల్లో సత్తాచాటారు. జలవనరుల శాఖ డీఈ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జగన్నాధపురం, జుత్తాడ మీడియం సంఘాల చైర్మన్లుగా కొటాన సూరిదేముడు, గూ నూరు ఎర్రినాయుడు ఎన్నికకాగా, లక్కవరం రేవళ్ల సంఘం అధ్యక్ష ఎన్నిక మాత్రం వాయిదాపడింది. ఇక్కడ డైరెక్టర్లంతా టీడీపీ మద్దతుదారులే విజయం సాధించారు. పీఎస్‌పేట సంఘం చైర్మన్‌గా జామి గోపి, చాకిపల్లికి ఎలమంచిలి గోవింద్, భోగాపురానికి కొణతాల సూరి అప్పారావు, గజపతినగరంను ఆడారి రమణ, గౌరీపట్నం సంఘానికి పల్లేల గంగాధర్, అంకుపాలెంకు కారెడ్ల కాసు బాబు, గోవాడకు షోడ అచ్చిబాబు, శ్రీరాంపట్నంనకు ఉగ్గిన రమణబాబు, పీఎస్‌పేటరూ2 సంఘానికి పాము అప్పారావు, బెన్నవోలుకు కంచిపాటి ఈశ్వరరావు, భోగాపురం కాలువ సంఘానికి బొడ్డేడ శివగణేశ్, ఎం. కొత్తపల్లి సంఘానికి మువ్వల పరదేశమ్మలు ఎన్నికయ్యారు. అంబేరుపురం పిల్లకానివాని సంఘం చైర్మన్‌గా వేగి వరహా గంగ ఈశ్వరరావు, అంకుపాలెం పాత చెరువు సంఘ అధ్యక్షునిగా గండి సన్యాసినాయుడు , నరసాపురం ఏనుగుబలి సంఘం ఆడారి గోవిందరాజు, శేమునాపల్లికి బొడ్డేడ సూర్యానారాయణ, దుడ్డుపాలెంకు గొంప వెంకటరావు లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యే అభినందన

కాగా ఈ ఎన్నికలు స్వయంగా పర్యవేక్షించిన స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూ నూరు మల్లునాయుడు, బొడ్డేడ గంగాధర్, దేవరపల్లి వెంకట అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్, లీగల్‌సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, జనసేననాయకులు సిరిపురపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

90 డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవం

చీడికాడ: మండలంలో కోనాం జలాశయం పరిధిలో తొమ్మిది సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. వీటిలో మూడు మైనర్ సంఘాలుకాగా, ఆరు మీడియం సంఘాలు. అడ్డులోవగెడ్డ, కామునిగెడ్డ, జూరెడ్డివాని చెరువు సంఘాలకు సంబంధించి ఆరు డైరెక్టర్లకు చొప్పున ఒక్కొక్కరే నామినేషన్‌లువేశారు. హైలెవెల్ చానల్ 1, 2, సిరిజాం ఛానల్ -1 , లక్ష్మీపురం-1, లక్ష్మీపురం చానల్- 2వ సంఘాలతో పాటు మర్లగుమ్మి ఆనకట్ట పరిధిలో దిబ్బపాలెం చానల్‌కు 12 మంది డైరెక్టర్లు చొప్పున 90 డైరెక్టర్ల స్థానాలకు ఎన్నిక జరిగింది. వీరందరినీ అధికారులు ఏకగ్రీ వంగా ఎన్నికైనట్టు తెలిపారు. మైనర్ సంఘాలకు తురువోలు, వీరభద్రునిపేటల్లో నిర్వహించగా, మీడియం సంఘాలకు అప్పలరాజుపురం, జి.కొత్తపల్లి, జెబి.పురం, దిబ్బపాలెం, తురువోలు, చీడికాడ పాఠశాలలో ఎన్నికలు జరిగాయి. హైలెవెల్ ఛానల్ అధ్యక్ష, ఉపా ధ్యక్షులు మినహాయిస్తే అన్ని సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు పోతల చిన్నంనాయుడు, మాజీ ఎంపీపీలు పోతల రమణమ్మ, కుచ్చు కళావతి, నాయకులుపల్లి రాజుబాబు, గవిరెడ్డి జగన్నాథం, కొల్లి సూరినాయుడు, రె డ్డి సన్యాసినాయుడు, రెడ్డి రాము, పాత్రిని జయ పర్యవేక్షించారు. హైలెవెల్ చానల్ రెండవ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికను వా యిదా వేశారు. దీనిలో హెచ్ఎల్‌సీ- 1వ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా పోతల చిన్నంనాయుడు, రెడ్డి సింహాచలంనాయుడు, మర్లగుమ్మి చానల్ పరిధిలో దిబ్బపాలెం సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్షులు దారపు మండేలు, మైచర్ల తాతారావు, లక్ష్మీపురం చానల్ సంఘానికి కొల్లి పైడంనాయుడు, కోన అప్పారావు, లక్ష్మీపురం- 2వ సంఘానికి కొట్యాడ చిన్నంనాయుడు, దొడ్డి వెంకటరమణ, సిరిజాం చానల్‌కు సిం గంపల్లి శ్రీరా మ్మూర్తి, నారాయణమూర్తి, అడ్డులోవగెడ్డ సంఘానికి సబ్బవరపు గంగునాయుడు, బండారు నర్సిం హమూర్తి, కామునిగెడ్డసంఘానికి డోకలరమణ, పెద్దింటి కొండబాబు, జూరెడ్డివాని చెరువుకు పాత్రిని జగన్నాథ రావు, లాలం శ్రీరామ్మూర్తిను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. హెచ్ఎల్‌సీ- 2వ సంఘానికి అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక వాయిదా వేశారు.

హైలెవెల్ చానల్-2 అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎంపిక వాయిదా

కోనాం జలాశయం పరిధిలో హైలెవెల్ ఛానల్-2 సంఘానికి జరిగిన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికను వాయిదా వేశారు. అయితే ఈ ఛానల్ పరిధిలోని గొర్లి మునలి, రామునాయుడులు ఇద్దరూ ఒకే సంఘానికి అధ్యక్ష పదవికోసం పోటీపడ్డారు. ఈ అధ్యక్షపదవిని చెరో రెండున్నరేళ్ల కాలంపాటు పదవులు నిర్వహించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఇరువర్గాలకు చెరో ఆరు డైరెక్టర్లు చొప్పున ఎన్నుకున్నారు. అధ్యక్ష స్థానం ఎంపికలో అభిప్రాయాలు రావడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో అధికారులు ఎన్నికను వాయిదా వేశారు.


చిన్నంనాయుడు, హెచ్ఎల్‌సి 1వ సంఘం అధ్యక్షుడు


పైడంనాయుడు, లక్ష్మీపురం 1వ సంఘం అధ్యక్షుడు


శ్రీరామ్మూర్తి, శిరిజాం చానల్ అధ్యక్షుడు

రెండు సాగు నీటి సంఘాల ఎన్నికలు వాయిదా


వారాడ బ్రాంచి కెనాల్‌కు చైర్మన్, వైస్ చైర్మన్‌లతో కూటమి నాయకులు

కె.కోటపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి 14 సాగునీటి సంఘాల్లో వి.సంతపాలెం నా గారాయుడు చెరువు, గొండుపాలెం సీతమ్మ చెరువుకు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్నందున అధికారులు ఎన్నికలు నిలిపివేశారు. రైవాడ ప్రాజెక్టు పరిధిలో ఉన్న వారాడ బ్రాంచ్ కెనాల్‌కు బొడ్డు ఉమాదేవి (కూటమి మద్దతుదారు), మేడిచర్ల చానల్‌కు పూడి ప్రకాశరావు, రొంగలనాయుడుపాలెం చానల్‌కు కొల్లి స్వామినాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైనర్ సంఘాల్లో కె. కోటపాడు పైడమ్మ చెరువుకు పైలా గంగునాయుడు, గుల్లేపల్లి దారమూడి కట్టు చెరువుకు తంగేటి ముత్యాలు, కింతాడ రావిబంధ చెరువుకు నక్కెళ్ళ ఈశ్వర నరసింహ, సూరెడ్డిపాలెం మొండిగడ్డ చెరువుకు సూరెడ్డి లక్ష్మణమూర్తి, సింగన్న దొరపాలెం కాముడు గెడ్డకు బండారు శ్రీనివాసరావు, చౌడువాడలోని జగ్గరాజు కాలువ నీటి సంఘం అధ్యక్షునిగా కె. అప్పారావు, అదే గ్రామం పరిధిలోని చిట్టిగడ్డ చానల్ అధ్యక్షుడిగా కె. సత్యనారాయణ, గరుగుబిల్లి చానల్ నీటి సంఘం అధ్యక్షునిగా వంటాకు నాగరాజులు చైర్మన్లుగా ఏకగ్రీవమైనట్టు జల వనరులశాఖ డీఈ సత్యంనాయుడు తెలిపారు.

మాడుగులలో...

మాడుగుల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు తహసీల్దార్ రమాదేవి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఏఈ భార్గవ్‌కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. 14మైనర్ సాగునీటి సంఘాలకుగాను 12 సంఘాల డైరెక్టర్లను టీడీపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన రెండు ఎం.కృష్ణపురం, ఎం.కోడూరు సాగునీటి సంఘాల ఎన్నిక ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదరక ఎన్నిక నిలుపుదల జరిగింది. మీడియం సాగునీటి సంఘాలు ఎనిమిదికి గాను ఏడింటికి సంబంధించి టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంకాగా, శిరిజాం కాలువ సాగునీటిసంఘం ఎన్నిక వాయిదా పడింది. మొత్తం 22 సాగునీటి సంఘాలకు ఎన్నిక జరగగా 19 సాగునీటి సంఘాల్లో టీడీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన మూడు ఏకాభిప్రాయం కుదరక రెండు వాయిదా పడ్డాయి. ఒకదానికి ఎన్నిక జరగలేదు.

రోలుగుంటలో 10 సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

రోలుగుంట, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 10 సాగునీటి సంఘాలకు ఎన్నికలు శనివారం ప్రశాతంగా జరిగాయి. తహసీల్దార్ నాగమ్మ, డీటీ శంకరరావు, ఇరిగేషన్ ఏఈ సూర్య తదితరులు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. వెదుళ్లవలస పోతలవారి సాగునీటి సంఘం, బలిజిపాలెం గుండుబాడు గెడ్డ సంఘ ఉపాధ్యక్షుని ఎన్నిక వైసీపీ మద్దతుతో ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన అన్ని సంఘాలు టీడీపీ మద్దతుదారులు ఎ న్నికయ్యారు. గుండుబాడు దొరచెరువు ప్రెసిడెంట్‌గా మరిశా రాజుబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా మళ్ల శ్రీను, బలిజిపాలెం గుండుబాడు గెడ్డ ప్రెసిడెంట్‌గా వార పోతురాజు, వైస్ ప్రెసిడెంట్‌గా గుర్రం సురేంద్ర (వైసీపీ మద్దతు), అడ్డసరం తివ్వలగెడ్డ ప్రెసిడెంట్‌గా తంగేటి ఎరుకునాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా బల్ల లక్ష్మణ(టీడీపీ), కంచగుమ్మల తిమ్మరాజు చెరువు ప్రెసిడెంట్‌గా యర్రా రాజుబాబు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా కోనా రమణ(టీడీపీ) ఎన్నికయ్యారు.


కొమరవోలు ఆవ ప్రెసిడెంట్‌గా పోతల శ్రీనివాసరావు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా దంట్ల సత్యనారాయణ(టీడీపీ), కొవ్వూరు కనుముల చెరువు ప్రెసిడెంట్‌గా యర్రంశెట్టి అప్పలనాయుడు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా వై.వాసుదేవమూర్తి(టీడీపీ),వెదుళ్లవలస పోతలవారి చెరువు ప్రెసిడెంట్‌గా మలసాల రమణాజీ(వైసీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా చందక నూకరాజు(వైసీపీ). నిండుగొండ పినపోతువారి చెరువు ప్రెసిడెంట్‌గా కాళ్ల వరహాలనాయుడు(టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా ఇటంశెట్టి బాబురావు(టీడీపీ), 9. కుసర్లపూడి కైసర్లవాని చెరువు ప్రెసిడెంట్‌గా అనిమిరెడ్డి శ్రీనివాసరావు (టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా గొల్లు గోవిందరాజు (టీడీపీ), జానకీరాంపురం అనిమిరెడ్డి వారి చెరువు ప్రెసిడెంట్‌గా దేవాడ వెంకటరమణ (టీడీపీ), వైస్ ప్రెసిడెంట్‌గా లాలం సూరిబాబు(టీడీపీ మద్దతు)తో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


నిండుగొండ చెరువు ప్రెసిడెంట్ వరహాలు నాయుడుకు ధ్రువపత్రమిస్తున్న అధికారులు

లోన్ యాప్‌ల ఆగడాలు

విశాఖలో మళ్లీ మొదలు

- నాలుగు రోజుల క్రితం యువకుడి ఆత్మహత్య
- ఇన్‌స్టెంట్ లోన్ అంటూ వల
- మొబైల్ ఫోన్‌లకు మెసేజ్‌లు, లింక్‌లు...
- ఉచ్చులో పడితే అంతే సంగతులు
- అసలు, వడ్డీ కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధింపులు
- వారు అడిగిన మొత్తం చెల్లించకుంటే ఫొటోలు మార్ఫింగ్ చేసి బంధువులకు పంపుతామంటూ బెదిరింపులు





పోలీసులు గుర్తించిన మోసపూరిత లోన్‌యాప్‌లు 204

వాటిలో ప్రధానమైనవి:

- షటిల్ లోన్
- ఈజీ లోన్
- క్యాష్ నీమ్
- లోన్ ఫ్రంట్
- సిల్వర్ కాయిన్
- హోమ్ క్యాష్
- ఎస్ క్యాష్
- క్రేజీ బీ
- డైలీ లోన్
- క్రెడిట్ బీ
- క్యాష్ జీ
- కాయిన్ పాకెట్
- షేర్ లోన్, రుపీ టైగర్
- ఆల్ఫా లోన్
- లోన్ రిస్క్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

దండుబజార్ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల యువకుడు చేపల వేట ద్వారా జీవనం సాగిస్తున్నాడు. ఒక యువతిని ప్రేమించి అక్టోబరు 20న వివాహం చేసుకున్నాడు. కొద్దిరోజుల కిందట మొబైల్ ఫోన్‌కు ఇన్‌స్టెంట్ లోన్ పేరుతో లింక్ రావడంతో క్లిక్ చేశాడు. రూ.రెండు వేలు లోన్ తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని తరువాత తీర్చేశాడు. అయినా వడ్డీ కింద ఇంకా కట్టాల్సింది ఉందంటూ వేధించడం మొదలు పెట్టారు. నాలుగు రోజుల కిందట యువకుడితో పాటు కుటుంబ సభ్యుల ఫొటోలు మార్ఫింగ్ చేసి బంధువులకు వాట్సాప్ ద్వారా పంపించారు. దాంతో మనస్తాపం చెందిన యువకుడు ఈ నెల ఏడో తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు.

లోన్ యాప్‌ల నిర్వాహకుల ఆగడాలు మళ్లీ పెరుగుతున్నాయి. రెండేళ్ల కిందట గాజువాక ప్రాంతానికి చెందిన ఒక యువతి ఆత్మహత్య చేసుకోవడంతో లోన్‌యాప్‌ల బాధితులు ఎవరైనా ఉంటే తమను సంప్రతించాలని పోలీసులు కోరారు. పదుల సంఖ్యలో బాధితులు స్టేషన్లకు రావడంతో వారిచ్చిన సమాచారం ఆధారంగా కొన్ని యాప్‌ల నిర్వాహకులను అరెస్టు చేశారు. ఆ సమయంలో ఇన్‌స్టెంట్ లోన్ పేరుతో ఉచ్చులోకి దింపే యాప్‌లు 204 ఉన్నట్టు గుర్తించి వాటి వివరాలను ప్రజలకు విడుదల చేశారు. తరువాత లోన్‌యాప్‌ల నిర్వాహకులు దూకుడు తగ్గించారు. తాజాగా దండుబజార్‌కు చెందిన నవవరుడు ఆత్మహత్య చేసుకోవడంతో లోన్ యాప్‌లపై మరోసారి చర్చ మొదలైంది. కుటుంబ సభ్యులు ఈనెల తొమ్మిదో తేదీన సీపీ శంఖబ్రతబాగ్చిని కలిసి ఫిర్యాదు చేయడంతో జరిగిన దారుణం వెలుగులోకి వచ్చింది.

అడగకపోయినా రుణాలు మంజూరు

రుణం అడగకుండానే లోన్ యాప్ నిర్వాహకులు మొబైల్ ఫోన్‌కు మెసేజ్‌లు చేస్తుంటారు. లోన్ కావాలనుకుంటే తాము చెప్పిన నంబర్‌కు ఫోన్ చేయాలని లేదంటే లింక్‌ను క్లిక్ చేయాలని సూచిస్తారు. దీంతో యువకులు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారు తర్వాత ఎదురయ్యే పరిణామాల గురించి ఆలోచించకుండానే రుణం వస్తుందనే ఉద్దేశంతో ఫోన్ చేయడం లేదా లింక్ క్లిక్ చేయడం చేస్తున్నారు. రుణం మంజూరు చేసినప్పుడే టర్మ్స్ అండ్ కండీషన్స్ పేరుతో బాధితుడి ఫోన్‌లోని కాంటాక్ట్స్, ఫొటో గ్యాలరీ యాక్సిస్‌ను యాప్‌ల నిర్వాహకులు తీసుకుంటారు. దీనివల్ల ఫోన్‌లోని ఫొటోలు, కాంటాక్ట్ నంబర్లు వంటి వివరాలన్నీ యాప్‌ల నిర్వాహకుల చేతుల్లోకి వెళ్లిపోతాయి. లోన్ మంజూరుచేసిన తర్వాత రోజు నుంచి తిరిగి చెల్లింపుల కోసం ఒత్తిడి ప్రారంభిస్తారు. వాయిదాలను సకాలంలో కట్టకపోయినా, వారు చెప్పినంత వడ్డీ చెల్లించకపోయినా ఫోన్‌లోని కాంటాక్టు నంబర్లు అన్నింటికీ మార్ఫింగ్ చేసిన ఫొటోలు పంపిస్తారు. దీంతో బాధితులు అవమాన భారంతో తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్నాళ్ల కిందట ఎండాడ పనోరమ హిల్స్‌లో నివాసముంటున్న ఒక మహిళ సెల్‌ఫోన్‌కు రూ.30 వేలు రుణం అర్హత ఉందంటూ మెసేజ్ వచ్చింది. అదేమిటో తెలుసుకునేందుకు మెసేజ్‌ను ఓపెన్‌చేసిన వెంటనే ఫోన్ పే ద్వారా ఆమె ఖాతాకు రూ.1,240 జమ అయ్యాయి. వెంటనే 'మీరు లోన్ తీసుకున్నందున వాయిదాలు కట్టాలని ఎవరో ఫోన్ చేసి అడగడం ప్రారంభించారు. బాధితురాలు దానిని తేలిగ్గా తీసుకుని ఆ నంబర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టేశారు. దీంతో సదరు మహిళ ఫొటోలను యాప్ నిర్వాహకులు మార్ఫింగ్ చేసి ఆమె సెల్‌ఫోన్ కాంటాక్ట్స్‌లోని నంబర్లకు పంపించసాగారు. ఆ విషయం తెలిసి ఆందోళనకు గురైన ఆమె వాళ్లు అడిగిన రూ.20 వేలు మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా కట్టేశారు. అయినప్పటికీ ఇంకా వేధింపులు కొనసాగించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లోన్‌యాప్‌ల వలలో పడొద్దు



లోన్‌యాప్‌లు యమపాశాలు వంటివి. ఒకసారి వాటి వలకు చిక్కితే జీవితకాలం ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఎవరు వాటి జోలికి వెళ్లొద్దు. ఎవరైనా లోన్ ఇస్తామని మెసేజ్‌లు పంపినా, గుర్తు తెలియని లింక్‌లు వచ్చినా వాటికి స్పందించకూడదు. కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న లోన్‌యాప్‌ల నిర్వాహకుల ఆగడాలు మళ్లీ మొదలయ్యాయి. లోన్‌యాప్‌ల మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీపీ శంఖబ్రతబాగ్చి ఆదేశాలు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- కె.భవానీప్రసాద్, సైబర్‌క్రైమ్ సీఐ

విదేశాల నుంచే నిర్వహణ

ఇన్‌స్టంట్ లోన్ యాప్‌ల నిర్వాహకులంతా విదేశాల్లో ఉంటూ కార్యకలాపాలు సాగిస్తుంటారు. కాల్‌సెంటర్ ఏర్పాటుచేసుకుని అన్ని భాషలు మాట్లాడగలిగే వారిని ఉద్యోగాల్లో పెట్టుకుంటారు. ఏ రాష్ట్రానికి చెందిన వారితో మాట్లాడాల్సి వస్తే ఆ రాష్ట్ర భాష మాట్లాడే వారితో ఫోన్ చేయిస్తారు. ఒకవేళ ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేసినాసరే తమ ఉనికి తెలియకుండా ఉండేందుకు దొంగపత్రాలతో పొందిన సిమ్‌కార్డులు, బ్యాంక్ ఖాతాలను వాడుతున్నారు. దీనివల్ల నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది.

ఎస్టీ హాస్టళ్ల కష్టాలు తీరేదెన్నడో?

... 5వ పేజీ తరువాయి

చెక్కీలు, అరటి పండు రెండేసి రోజులు పెడుతున్నారు. అయితే ఎస్టీ వసతి గృహాల్లో వంట మనిషి, హెల్పర్, వాచ్‌మన్ పోస్టులు భర్తీకాకపోవడంతో వార్డెన్లు విద్యార్థుల మెనూ లోంచి పాలు, వేరుశెనగ పప్పు చెక్కీ కోత పెట్టి ప్రైవేటుగా సిబ్బందిని నియమించుకుని నెట్టుకొస్తున్నారు. దీని వల్ల వార్డెన్లు కూడా చేతి డబ్బులు వదిలించుకుంటున్నారు. సకాలంలో డైట్ బిల్లులు మంజూరు కాక అప్పులు చేసి వసతిగృహాలు నడుపుతున్నారు. దీనికితోడు అద్దె భవనాల్లో హాస్టళ్ల నిర్వహించడంతో విద్యార్థులకు వసతి, సౌకర్యాలు సరిపోక ఇబ్బంది పడుతున్నారు. నర్సీపట్నం ఐదు ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలు ఉంటే వాటిలో రెండు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఉంది.

డైట్ బిల్లు నుంచే సిబ్బందికి జీతాలు

గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1600 డైట్ బిల్లులో రూ.8లు చొప్పున సిబ్బంది జీతాలకు ఖర్చు చేస్తున్నారు. వంట మనిషి, హెల్పర్, వాచ్‌మన్ జీతాల కోసం ప్రతి నెలా రూ.20 వేలు నుంచి రూ.30 వేలు వరకు కేటాయిస్తున్నారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి ప్రైవేటుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవలసి వస్తోంది. ఎస్టీ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సిబ్బందిని నియమించాలని, విద్యార్థుల భోజన మెనూలో కోత లేకుండా చూడాని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శిరీషాని వివరణ కోరగా సిబ్బంది నియామకంపై ప్రతిపాదనలు పంపామని, ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు.

నీటి సంఘాల ఎన్నికల్లో కూటమిదే హవా

... 5వ పేజీ తరువాయి

రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల పరిధిలోని 28 నీటి వినియోగదారుల సంఘాల 332 ప్రాదేశిక స్థానాల్లో 314 మంది కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 9 చోట్ల ఎన్నికలు జరిగాయి. ఇంకా 9 స్థానాలకు సంబంధించి ఫలితాలు ప్రకటించాల్సి ఉంది.

జిల్లాలో భారీ నీటి ప్రాజెక్టు

తాండ పరిధిలో 16 నీటి వినియోగదారుల సంఘాల 192 ప్రాదేశిక స్థానాలకు సంబంధించి 191 మంది కూటమి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంకా ఒక స్థానం ప్రకటించాల్సి ఉంది.

-కోటవురట్ల మండలంలో మూడు మేజర్ ఛానళ్లకు, ఏడు మైనర్ ఛానళ్లకు అధికారులు శనివారం ఎన్నికలు నిర్వహించగా.. దుగ్గాడ సుంకపూర్ ఐదో సెగ్మెంట్, కోటవురట్ల ఛానల్ నాలుగో సెగ్మెంట్ ఎన్నిక వాయిదా పడింది.

-దేవరాపల్లి మండలంలోని ఏ.కొత్తపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో సాగునీటి సంఘం ఎన్నిక వాయిదా పడింది. గందరగోళ పరిస్థితులు ఏర్పడడంతో రెడ్డివాని, పెద్దివాని చెరువు సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా వేసినట్టు ఎన్నికల అధికారి, డిప్యూటీ తహసీల్దార్ అప్పారావు ప్రకటించారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	103.00
లైవ్ ధర	123.00
విత్ స్కిన్	216.00
స్కిన్ లెస్	226.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	620
విజయనగరం	624
శ్రీకాకుళం	624

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య

అనకాపల్లి టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకుంటే కక్షిదారులకు సత్వర న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య పేర్కొన్నారు. అనకాపల్లి కోర్టులో శనివారం మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపాటి గొడవలతో బంధువులు కోర్టులకు ఎక్కి, ఆర్థికంగా ఇబ్బంది పడే సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రధానంగా ఆస్తుల విషయంలో కోర్టు మెట్లు ఎక్కి కాలాన్ని వృథా చేసుకుంటారన్నారు. అలాంటి వారు లోక్‌అదాలత్‌ను ఆశ్రయిస్తే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చనని సూచించారు. ఈ లోక్‌అదాలత్‌లో 1600 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ధర్మారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుఢిజీ ఎంజేవీఎస్ కుమార్, కార్యదర్శి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి శ్రీవిద్య

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య


పోలిశెట్టి రమణ(ఫైల్)

ఎస్.రాయవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన పోలిశెట్టి రమణ (51) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు హెడ్ కానిస్టేబుల్ భూలోక శనివారం తెలిపారు. ఆయన అందించిన వివరాలిలా ఉన్నాయి. ధర్మవరం అగ్రహారానికి చెందిన పోలిశెట్టి రమణ మార్కెంట్ నేవీలో బోషన్‌గా పనిచేస్తుంటాడు. ఇతడికి భార్య ఉమాదేవి, కుమార్తెలు శ్రావ్య, శౌమ్య, కుమారుడు సంతోష్ ఉన్నారు. అయితే రమణ ఎక్కువగా మద్యం తాగుతూ ఉంటాడు. ఇదిలావుంటే రమణ పెద్ద కుమార్తె శ్రావ్యకు ఎంసెట్‌లో 500 ర్యాంకు రావడంతో విజ్ఞాన్ కాలేజీలో ఆమెకు ఫ్రీగా ఫార్మసీ సీటు వచ్చింది. శ్రావ్యకు చదువుకోవడం అంటే ఇష్టం. దాంతో తల్లి ఉమాదేవి శ్రావ్యను చదివిస్తానంటూ భర్త రమణకు శుక్రవారం చెప్పింది. అందుకు రమణ అంగీకరించలేదు. తన కుమార్తెకు పెళ్లి చేస్తానని చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది. దీంతో అప్పటికే మద్యం సేవించిన రమణ అదే రోజు మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఇంటిలో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో వెంటనే భార్య ఉమాదేవి చుట్టు పక్కల సాయంతో భర్తను ఆటోపై నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ఆస్పత్రికి రిఫర్ చేశారు. మెరుగైన వైద్యం కోసం తుని పాండురంగ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యం అందించిన వైద్యులు ఆయన్ని విశాఖ కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రమణ శనివారం మృతి చెందాడు. భార్య ఉమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ భూలోక చెప్పారు. రమణ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సాగు నీటి వనరుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రిజర్వాయర్లు, సాగునీటి చెరువులు, పంట కాలువల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులకు సూచించారు. శనివారం నియోజవర్గంలో సాగు నీటి సంఘాల ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు, డైరెక్టర్లు స్పీకర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో 365 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. తాండవ రిజర్వాయర్ మేజర్ ప్రాజెక్ట్‌లో 13 సెగ్మెంట్లులో 153 మంది, నర్సీపట్నం పరిధిలోని రావణాపల్లితో సహా 36 సంఘాలలో 212 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. కాలువల లైనింగ్ పనులు, గేట్లు మరమ్మతులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన నిధులు మంజూరుకి కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, అటువంటి పరిస్థితి రాకుండా చూస్తానన్నారు.

28 మద్యం సీసాలు స్వాధీనం

చోడవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 28 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ ఎం.శేఖరం శనివారం తెలిపారు. అనధికారికంగా మద్యం అమ్ముతున్న వీరిపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు.

నేవీ రోడ్డులో ప్రయాణమంటే హడల్

... 5వ పేజీ తరువాయి

దుమ్ము, ధూళి సమీప గ్రామాల్లోని ఇళ్లు, దుకాణాల్లోకి ఎక్కువగా వస్తుండడంతో ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. దుమ్ము ఆహార పదార్థాలు, తాగునీటిలో పడుతుండడంతో అనారోగ్యానికి, చర్మవ్యాధులకు గురవుతున్నామని గోవిందపాలెం, రాంబిల్లి, కొండవారపాలెం, అప్పన్నపాలెం, సంతపాలెం, కృష్ణంపాలెం, తదితర గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లోని ఇళ్లలోకి దుమ్ము, ధూళి వస్తుండడంతో ఇంటి చుట్టూ ప్లాస్టిక్ కవర్లు, సిమెంట్ సంచులు కట్టుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ మార్గాన్ని పునర్నిర్మించడంతో పాటు దుమ్ము, ధూళి ఎగసిపడకుండా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లైక్స్ లేవాయె...కామెంట్స్ రావాయె...

... 5వ పేజీ తరువాయి

తీవ్రమైన టెన్షన్, ఒత్తిడికి గురవుతుంటారని, కొందరిలో ఆందోళన, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఫ్రెండ్స్‌గా ఉన్నవారు స్పందించకపోతే వారితో బయట మాట్లాడడం కూడా మానేస్తుంటారని, తన పోస్టుకు స్పందించని వాళ్లతో తానెందుకు మాట్లాడాలన్న భావనలో చాలామంది ఉంటున్నారని చెబుతున్నారు.

పోలికతో సమస్య...

ఇటువంటి సమస్య ఎక్కువగా ఎదుటి వారితో పోల్చుకోవడం వల్ల వస్తుంది. తమ సర్కిల్‌లో ఉన్న ఒక వ్యక్తికి ఎక్కువ మంది ఫాలోవర్స్, ఫ్రెండ్స్ ఉన్నా, వారికి ఎక్కువ కామెంట్లు వస్తున్నా చూసి చాలామంది తట్టుకోలేకపోతుంటారని చెబుతున్నారు. వారి స్థాయిలో తనకు రావడం లేదన్న బాధతో తెగ మథనపడుతుంటారని నిపుణులు చెబుతున్నారు. తినేందుకు ఇష్టపడరని, నిద్ర కూడా సరిగా పోరని పేర్కొంటున్నారు. ఇది విద్యార్థుల్లో అధికంగా కనిపిస్తోందని, వయసుతో సంబంధం లేకుండా మహిళల్లోనూ ఇటువంటి సమస్య ఉన్నట్టు చెబుతున్నారు.

వేధింపులు

ఇక భిన్నమైన అంశాలపై వీడియోలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే వారికి రకరకాల కామెంట్లు వస్తుంటాయి. కొన్ని అసభ్యకరంగా కూడా ఉంటాయి. ఇటువంటి కామెంట్లతో ఇబ్బంది పడుతున్నవాళ్లు ఉన్నారు. కొందరు వేధింపులకు గురిచేస్తుండడంతో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై నిపుణులను సంప్రతిస్తున్న వారి సంఖ్య పెరిగింది. వీరిలో ఎక్కువగా మహిళలు ఉంటున్నారు. యూట్యూబ్ వీడియోలు, రీల్స్ చేసే వారికి ఈ సమస్య ఉత్పన్నమవుతోంది.

పోల్చి చూసుకోవడం వల్లే ఇబ్బందులు

డాక్టర్ ఎన్ఎన్ నిహాల్, మానసిక వైద్య నిపుణులు

సామాజిక మాధ్యమాల్లో చేసే పోస్టులకు వచ్చే రియాక్షన్స్ చూసుకుంటూ చాలామంది ఒత్తిడికి గురవుతున్నారు. ఇది చాలా చిన్న విషయం అని గుర్తించడం లేదు. ఇదంతా ఇతరులతో పోల్చుకోవడం వల్ల వస్తున్న ఇబ్బంది. ఒకసారి పోస్టు పెట్టిన తరువాత గంటల తరబడి వాటికి వచ్చిన రియాక్షన్స్ లెక్కించుకుంటూ కూర్చుంటున్నారు. గంటల తరబడి సామాజిక మాధ్యమాలకు సమయాన్ని వెచ్చించడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొన్నిసార్లు స్నేహితుల మధ్య గొడవకు కూడా ఇది కారణం అవుతోంది. పిల్లాడు దిగులుగా ఉంటున్నాడని, ఎవరితో మాట్లాడడం లేదని కొందరు తల్లిదండ్రులు చెబుతున్నారు. విషయం ఏమిటని ఆరా తీస్తే ఈ విషయాలను చెబుతున్నారు.

క్రైం... crime news

రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

మరో యువకుడికి తీవ్ర గాయాలు


మృతి చెందిన దుర్గాప్రసాద్ (ఫైల్)

ఎలమంచిలి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి):మండలంలోని లైనుకొత్తూరు, రేగుపాలెం గ్రామాల మధ్య పాత జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో బాలుడు మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి మృతుడి బంధువులు, స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి.

ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న డి. దుర్గా ప్రసాద్(14), ప్రవీణ్, మరికొంతమంది స్నేహితులు శనివారం ఎలమంచిలిలో మ్యాట్నీ సినిమాకు వెళ్లారు. సినిమా చూసిన తర్వాత సాయంత్రం స్నేహితులందరూ ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా లైనుకొత్తూరు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్, ప్రవీణ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వీరిని స్నేహితులు ద్విచక్ర వాహనాలపై ఎలమంచిలి సీహెచ్‌సికి తరలించారు. అప్పటికే దుర్గా ప్రసాద్ మృతి చెందినట్టు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రవీణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. దుర్గాప్రసాద్ తండ్రి ఆటో ఆటో నడుపుతుంటారు. తల్లికి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రి చికిత్స పొందుతున్నారని బంధువు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదంపై పోలీసులకు సమాచారం అందించినట్టు ఆయన తెలిపారు.

200 కిలోల గంజాయి స్వాధీనం

జి.మాడుగుల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రవాణాకు సిద్ధం చేసిన 200 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించి స్థానిక ఇన్‌చార్జి సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ అప్పలరాజు అందించిన వివరాలిలా ఉ న్నాయి. ముందస్తు సమాచారంతో శనివారం బొయితిలి పంచాయతీ గొందిపల్లి గ్రామానికి చెందిన తెరవాడ చిరంజీవి ఇంటి పక్కన పశువులదొడ్లో భద్రపరిచిన గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు వారు చెప్పారు.